నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
మంగళవారం | 29 అక్టోబర్ 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యే, కార్పొరేటర్‌కు సదర్ సమ్మేళనం ఆహ్వానం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ సండే మార్కెట్‌లో నవంబర్ 2వ తేదీన నిర్వహిస్తున్న సదర్ సమ్మేళనం కార్యక్రమానికి రావాలని నిర్వాహకులు ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్‌కు సోమవారం అందించారు. ఈ సందర్భంగా సమ్మేళనం పోస్టర్‌ను ఎమ్మెల్యే, కార్పొరేటర్‌తో నిర్వాహకులు ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో సదర్ అధ్యక్షులు పల్సర్ రాజు, ఐలేష్, ఒగ్గు భిక్షపాతి, తొంట నర్సింహా, కారికే అశోక్, ఊరెళ్ళ వెంకటేష్, కారికే కుమార్, కుమ్మరి శ్రీరాములు, కుమ్మరి కుమార్, జీతేందర్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ సీడీసీ చైర్మెన్‌గా మహమ్మద్ ముబీన్



నవతెలంగాణ-జహీరాబాద్ : జహీరాబాద్ సీడీసీ చైర్మెన్‌గా మహమ్మద్ ముబీన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సోమవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో ఉత్తర్వులను ముబీన్‌కు అంద చేశారు. సభ్యులుగా అలుగోలు గ్రామానికి చెందిన మల్లారెడ్డి, సజ్జరావుపట తాండాకు చెందిన చిన్న రాథోడ్లను నియమించారు. ఈ సందర్భంగా ముబీన్ మాట్లాడుతూ.. తన సొంత గ్రామానికి ఏకగ్రీవ సర్పంచ్‌గా ఒకసారి.. ఎన్నికల్లో మూడుసార్లు గెలిచి సర్పంచ్‌గా సేవలందించినట్టు చెప్పారు.అంతేకాకుండా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడిగా వివిధ రకాలుగా పార్టీకి సేవలు అంది ంచానన్నారు. సేవలు గుర్తించి సీడీసీ చైర్మెన్‌గా నియమించినందుకు మంత్రి దామోదర రాజనర్సింహకు, ఎంపీ సురేష్ షెట్కర్‌కు, సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డికి, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి ఉజ్వల రెడ్డికి, టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ కార్యకర్తలు నిర్భయంగా తమ సమస్యలను తెలిపి పరిష్కరించుకోవచ్చన్నారు జహీరాబాద్ నియోజకవ ర్గంలోని చెరకు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతున్నందు.. పరిష్కరించేందుకు కఠిన నిర్ణయాలను తీసుకుంటున్నామని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ శివలింగం, ఎస్ఐ కాశీనాథ్ అన్నారు. పట్టణంలోని హనుమాన్‌మందిర్ రోడ్డుకు ఇరువైపులా దుకాణాల ఎదుట ఫుట్‌పాత్‌లపై దుకాణ యజమానులు పెట్టిన సామగ్రిని తొలగింపజేశారు. దుకాణ యజమానులు ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పలు దఫాలుగా దుకాణాయమానులుతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ఫుట్‌పాత్‌లపై సామగ్రి పెట్టొద్దని చెప్పినప్పటికీ పట్టించుకోలేదన్నారు. అందువల్లే కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే ఇకముందు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై ప్రసాద్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమే



నవతెలంగాణ-ఝరాసంగం

ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి విరమణ సహజమేనని ఝరాసంగం మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. సోమవారం జరిగిన ఎల్గోయి ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు బిచ్చయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రిటైర్మెంట్ అనేది ఉద్యోగానికి మాత్రమే సమాజ సేవకు కాదు అన్నారు. కాగా 'గుర్తుంచుకోండి సారు.. మా గుండెల్లో కొలువైనారు.. మర్చిపోకండి సారు.. మమ్మిడిచి వెళుతున్న మీరు' అని విద్యార్థులు ఆలపించిన పాట పలు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను మైమరిపిం చింది. బిచ్చయ్య దంపతులకు పలు ఉపాధ్యాయ సంఘాలు, గ్రామస్తులు బంధుమిత్రులు ఘనంగా సన్మానిం చారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల శ్రేయస్సుకోసం పనిచేయాలని, భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని బిచ్చయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంగీత గుండప్ప, పంచాయతీ కార్యదర్శులు నర్సింలు, ధనరాజ్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతిలో మేకలు, గొర్రెల పెంపకంపై శిక్షణ



నవతెలంగాణ జహీరాబాద్

శాస్త్రీయ పద్ధతిలో మేకలు, గొర్రెల పెంపకంపై రైతులకు డీడీఎస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఐదురోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ కైలాష్.. పశుసంవర్ధక శాస్త్రవేత్త మేకలు, గొర్రె రకాలు వాటికి వచ్చే వ్యాధులు, మేతల రకాలు, దాన తయారీ, దాన యొక్క ప్రాముఖ్యత, ఆయుర్వే ద మందుల తయారీ గురించి వివరించారు. ఆయుర్వేద మందులను తయారు చేసేలా శిక్షణ ఇచ్చారు. నట్టల మందు ఏలా వేయాలనేది శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 20 మంది మహిళా రైతులు వివిధ గ్రామాల నుంచి వచ్చారు. ముఖ్యఅతిథిగా రజత్ గో ట్రస్ట్ లక్నో నుంచి వచ్చారు. డాక్టర్ వరప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డీడీఎస్ కెవికె ఈ శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను వారి గ్రామాలలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సదాశివపేట్ మండలం గొల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని వెంచర్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వెంచర్ వారు 13 ఎకరాలలో చేసిన ప్లాట్లను టెంపరరీ లేఅవుట్ చూయించి విక్రయించారని ఎండీ అహ్మద్ ప్రజావాణిలో కలెక్టర్‌కు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు. డిటిసిపి నిబంధనలను ఉల్లంఘించిన వెంచర్ యాజమాన్యంపైన, వారికి అనుకూలంగా వ్యవహరించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి వ్యవహారంపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని అబ్దుల్ ముబీన్ అక్కడికక్కడే మృతి చెందాడు. తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లాకు చెందిన అబ్దుల్ ముబీన్ (25) డీసీఎంపై క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. డీసీఎం ఓనర్ కమ్, డ్రైవర్‌గా పనిచేస్తున్న షేక్ ఫిరోజ్ ఆరోగ్యం బాగాలేనందున, ఓనర్ సూచనతో అబ్దుల్ ముబీన్ నిజామాబాదు నుంచి హైదరాబాదుకు డీసీఎం ను తీసుకెళ్తున్నాడు. సోమవారం రోజున తెల్లవారుజాము 3:30 గంటల సమయంలో తూప్రాన్ 44వ జాతీయ రహదారి సమీపంలోని ఎస్ఎస్ దాబా ప్రాంతంలో డీసీఎం రోడ్డు ప్రక్కన ఆపి మూత్ర విసర్జనకు వెళ్లి డీసీఎం పక్కవైపున నిలబడి ఉన్నాడు. అదే సమయంలో నిజామాబాద్ నుంచి హైదరాబాదు వైపు అతి వేగంతో వెళ్తున్న గుర్తు తెలియని వాహనాన్ని డ్రైవర్ జాగ్రత్తగా నడిపి అబ్దుల్ ముబీన్‌ను ఢీకొట్టి పారిపోయాడు. గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో తీవ్ర రక్తస్రావంతో ముబీన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాద విషయం ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు తెలియడంతో వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముబీన్ మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తం మార్చురీలో ఉంచారు. మృతుడి సోదరుడు అబ్దుల్ ముబషిర్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివానందం తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాలకు స్థల ఎంపిక పూర్తి చేయాలి





నవతెలంగాణ-పట్‌పల్లి

మండల కేంద్రానికి ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం స్థల ఎంపికను పూర్తి చేసి త్వరితగతిన కేటాయిం చాలని తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ షంబిరెడ్డిని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. మండల శివారులో ఇండియన్ ఆయిల్ పంపు నిర్మాణా నికి సోమవారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో మాట్లా డుతూ.. 2016లో మండలం ఏర్పాటైనా నేటికీ ప్రభుత్వ కార్యాలయాల నిర్మా ణానికి స్థల ఎంపిక జరగలేద న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం.. ఒక్కొక్కటీ నెరవేర్చుతు న్నామన్నారు. ప్రస్తుత పశువుల సంతలో పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇతర ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిం చేందుకు త్వరితగతిన స్థల ఎంపిక పూర్తి చేసి నివేదికను కలెక్టర్‌కు పంపించాలన్నారు. కార్యాలయాలు రహదారికి దగ్గర పట్‌పల్లి చౌరస్తాకు సమీపంగా ఉండే విధంగా చూడాలన్నారు. మండల కేంద్రంలో మిగిలిన రోడ్డు విస్తరణ చేపట్టి.. సైడ్ డ్రెయిన్ రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మిస్తామని.. స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రమేష్ జోషి, ఉమ్మడి రేగోడు మండల మాజీ ఎంపీపీ పాత్ర విఠల్, వినయ్ కుమార్ గౌడ్, అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేషారెడ్డి, షాద్నగర్ మాజీ సర్పంచ్ రమేష్, పట్పల్లి మాజీ సర్పంచ్ సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఓ గుండె ధైర్యం సీఐటీయూ

యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ-జిన్నారం

కార్మికులకు ఓ గుండె ధైర్యం.. అంతకుమించిన భరోసా సీఐటీయూ మాత్రమేనని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. జిన్నారం మండల పరిధిలోని కాజిపల్లి టిఐడిసి గేట్ మీటింగ్ సందర్భంగా సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయ న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట ్లాడుతూ.. ఎప్పటికప్పుడు కొత్త, కొత్త సౌకర్యాలు సాధిం చడంలో సీఐటీయూ ముందుంటుందన్నారు. పరిశ్రమలో జరుగ ుతున్న వేతన ఒప్పంద వివరాలను కార్మికులకు వెల్లడించారు. మంచి వేతన ఒప్పందాలు, వీడీఏ తదితర అనేక సౌకర్యాలు సీఐటీయూ ద్వారానే సాధ్యమన్నారు. కార్మికుల సంఘటితశక్తి ద్వారానే ఏదైనా కూడా సహకారమ వుతుంద న్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య, నాయకులు భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, సత్తయ్య, సుధాకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద కంజర్లలో బలవంతపు భూసేకరణ ఆపాలి

- 2013 భూసేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- కలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా.. కలెక్టర్‌కు వినతిపత్రం



నవతెలంగాణ-సంగారెడ్డి

పెద్దకంజర్లలో బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని, 2013 భూసేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని పెద్దకంజర్ల గ్రామంలోని రైతులు కలెక్టర్ ఆఫీసు వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రైతులతో కలిసి జయరాజు పాల్గొని మాట్లాడుతూ.. గ్రామంలో సర్వే నెంబర్ 120, 121, 125లలో గ్రామ రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం సేకరిస్తున్న బలవంతపు భూసేకరణ కార్యక్రమాన్ని వెంటనే ఆపాలన్నారు. గ్రామ రైతులకు న్యాయం జరిగే వరకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందన్నారు. గ్రామంలో నష్టపోయిన ప్రతీ ఒక్క రైతుకు 2013 చట్టం నష్టపరిహారం చెల్లించాలన్నారు. భూములు కోల్పోయిన ప్రతీ రైతు కుటుంబాలకు 300 గజాల ఇళ్ల స్థలం ఇవ్వాలన్నారు. హెచ్ఎండీఏ అధికారులు వచ్చి రైతుల కు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా బలవంతపు భూసే కరణ కార్యక్రమాన్ని చేపట్టడం దుర్మార్గమన్నారు. హెచ్ఎం డీఏ చర్యలతో గ్రామ రైతులు ఇబ్బందులు పడుతునా ్నరన్నారు. గ్రామ రైతుల నుంచి దాదాపు 20 ఎకరాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం టౌన్‌షిప్‌ల అభివృద్ధి పేరుతో భూసేకరణకు పూనుకున్నదన్నారు. ఒక ఎకరాకు రూ.15 లక్షల 75 వేల చొప్పున ప్రకటించినప్పటికీ.. సుమారు 100 మంది రైతులకు నేటికీ నష్టపరిహారం అందలేద న్నారు. గ్రామంలో గ్రామ సభ నిర్వహించకుండా.. రైతులకు ఎలాంటి నోటీసులు హెచ్ఎండీఏ ఇవ్వకుండా విలువైన భూములను తీసుకోవడం అన్యాయమన్నారు. ఇలాంటి భూసేకరణ చేపట్టొద్దని, భూసేకరణ కార్యక్రమం చేపట్టిన యెడల పెద్దకంజర్ల గ్రామ రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సీపీఐ(ఎం) ఏరియా కమిటీ కార్యదర్శి పి.నాగేశ్వరరావు హెచ్చరించారు. వందమంది రైతులు పొజిషన్‌లో ఉండి పట్టాదారు పాసు పుస్తకాలు కలిగి ఉన్నారని అయినప్పటికీ నష్టపరిహారం ఎందుకు చెల్లిం చడం లేదని మండిపడ్డారు. ఈ నిరసనలో వ్యకాస జిల్లా కార్యదర్శి నర్సింలు , మాజీ ఎంపీటీసీ సభ్యులు వీరగళ్ల జంగయ్య, ముత్యాలు, నర్సింలు,దుర్గయ్య, నాగేష్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-సంగారెడ్డి

రామచంద్రపురం పరిధిలోని ఈఎస్ఐ హాస్పిటల్‌లో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని.. ఇతర సమస్యలు పరిష్కరించి రెగ్యులరైజ్ చేయాలని సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ.. ఈఎస్ఐ హాస్పిటల్లో గత 12 ఏండ్ల నుంచి కార్మికులు పని చేస్తున్నా.. వారికి నేటికీ కనీస వేతనాలు, చట్టపరమైన సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు. అలాగే 4 నెలల నుంచి వేతనాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వేతనాలు ఇవ్వాలని కాంట్రాక్టర్‌ను అడిగితే రేపు.. మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించి కాంట్రాక్ట్‌ను రద్దుచేసి కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు నాయకులు నరసింహారెడ్డి, కార్మికులు యాదయ్య, సిద్ధు, సాయిరాం, రమేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీయడానికి జేవీవీ కృషి అభినందనీయం



నవతెలంగాణ-జోగిపేట

విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుటలో భాగంగా ప్రతీయేడు రాష్ట్ర వ్యాప్తంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని పీఆర్టీయూ టీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఏ.మాణయ్య అన్నారు. చెకు ముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ గోడ పత్రికను జోగిపేట బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఆవిష్కరించారు. జిల్లాలోని 8,9,10 తరగతుల విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా విద్యార్థులను ప్రోత్సాహించాలని ఉపాధ్యాయులను కోరారు. జేవీవీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదరులు బాలయ్య సాయితేజలు మాట్లాడుతూ.. పాఠశాల, మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిల్లో దశల వారీగా ఈ టెస్ట్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు వి. మహేష్ కుమార చారి, వి. వీరేశంలు మాట్లాడుతూ.. మండల విద్యాధికారి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతి సంవ త్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పరీక్ష విజయవంతం కావడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు త్రినాథ్ రావు, పీఆ ర్టీయూ పట్టణ అధ్యక్షులు ఎస్. నరోత్తం కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మంజ్య నాయక్,అనిల్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ డాక్టర్ నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి

ఆస్పత్రి వద్ద కుటుంబ సభ్యుల ఆందోళన





నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన చందా యాదగిరి (53) ఆరోగ్య సమస్య నిమిత్తం మూత్రం రావడం లేదని గ్రామంలోని ప్రథమ చికిత్స డాక్టర్ వద్దకు వెళ్లాడు. చేగుంటలోని ఆసుపత్రికి ఓ ప్రైవేట్ డాక్టర్ వెళ్ళమనగా గణేష్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం సోమవారం అడ్మిట్ కాగా అతనికి గ్లూకోజులు, సూదులు, ఇచ్చారని మధ్యాహ్నం ఆపరేషన్ చేస్తామని డాక్టర్లు తెలిపారు. వారు మెదక్ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళమనడంతో కుటుంబ సభ్యులు మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ యాదగిరిని చికిత్స నిమిత్తం చూడగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలపారు. దీంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, చేగుంట ప్రైవేట్ గణేష్ ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపు చేశారు. మృతుడి కుమారుడు చంద నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చైతన్య రెడ్డి తెలిపారు.



హార్ట్‌స్ట్రోక్‌తో చనిపోయాడు

గణేష్ ఆసుపత్రి డాక్టర్ జ్ఞానేశ్వర్

తమ ఆసుపత్రిలో యాదగిరి చికిత్స నిమిత్తం వచ్చాడని డాక్టర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. అతనికి ఉన్న ప్రాబ్లం చాలా పెద్దదని పెయిన్ కిల్లర్ వైద్యం చేశామని, మధ్యాహ్నం ఆపరేషన్ సమయంలో హార్ట్ స్ట్రోక్ రావడంతో అతను చనిపోయాడని, నిర్ధారణ కోసం మెదక్ ఆసుపత్రికి పంపించామని తెలిపారు. అలాగే పేషెంట్స్‌కు డయాబెటిస్ ఉందని డాక్టర్ జ్ఞానేశ్వర్ తెలిపారు.

వ్యవసాయ ఆధారిత రంగాలకు లోన్లు



-లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత రంగాలకు, వ్యాపారులకు వారి అర్హతను అనుగుణంగా బ్యాంక్ లోన్స్ ఇచ్చి ప్రోత్సహించాలని ఎల్డీఎం బ్యాంక్ మేనేజర్స్‌కి లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు ఆదేశించారు. సిద్దిపేట జిల్లాలోని అన్ని బ్యాంక్ మేనేజర్స్‌తో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రయారిటీ సెక్టర్ లెండింగ్‌లో విరివిగా లోన్స్ ఇవ్వాలని, జన సురక్ష క్యాంప్ లు జరిపి కస్టమర్లు అందరికీ ఇన్సూరెన్స్ చేయవలసిందిగా తెలిపారు. నాబార్డ్‌కి సంబంధించిన సబ్సిడీ స్కీమ్‌ను వివరించి, సబ్సిడీ లోన్స్ చేయాలని కోరారు. బ్యాంకు టార్గెట్స్‌ను పూర్తి చేయాలన్నారు. జిల్లా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లింకేజ్‌లో టాప్‌లో, పీఎమ్ఈ, ఎఫ్ఎఫ్ఎల్‌లో రెండవ స్థానంలో ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం బి. హరిబాబు, నాబార్డ్ నిఖిల్ రూడర్, ఎప్మా పీడీ హనుమంత్, అగ్రి కల్చర్ ఏడీ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు

సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో అక్రమ రిజిస్ట్రేషన్లు..!



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో జోరుగా అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నట్టు పట్టణంలో చర్చ జరుగుతుంది. ఇటీవలేకే ఇంటిని ఇద్దరిపై రిజిస్ట్రేషన్ చేసిన సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ కేంద్రంలో దుమారం లేపుతుంది. విశ్వసనీయ సమాచారం మేరకు మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట వార్డుకు చెందిన ఓ వ్యక్తి పేరున ఉన్న ఇంటిని తన భార్య పేరున రిజిస్ట్రేషన్ చేశారు. అనంతరం అదే ఇంటి నంబర్‌తో నకిలీ పత్రాలను సృష్టించి మరొకరికి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. ఒకే సమయంలో ఒకరికి గిఫ్ట్ డీడ్‌గా, మరొకరికి సేల్ డీడ్‌గా రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.నిబంధనలకు విరుద్ధంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని సమాచారం.

ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

గ్రీవెన్స్‌లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ధరణి సమస్యలు-30, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి-14, పించన్లు-02, ఎంప్లాయ్మెంట్-01, రుణమాఫీ-03, ఇతర సమస్యలు 36 మొత్తం-86 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
మంగళవారం | 29 అక్టోబర్ 2024 | www.navatelangana.com

ఎద్దు గానుగ నూనె తయారు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -సదాశివపేట

మండల పరిధి వెంకటపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎద్దు గానుగ నూనె తయారీ కేంద్రాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్వం ఎద్దులతో గానుగను ఆడించి నూనెను తీసేవారని, ప్రస్తుత కాలంలో రిఫైండ్ నూనెలకు జనాలు అలవాటు పడ్డారన్నారు. అలాంటి గానుగ నూనేను ప్రారంభించిన ప్రోప్రైటర్ గొల్ల అనిల్‌ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, నాయకులు సుధీర్ రెడ్డి ,నరేష్ గౌడ్, నాగేష్, బాబుజి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణం, మండలం, సదాశివపేట పట్టణం, మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదా రులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సోమ వారం అందజేశారు. మొత్తం రెండు మండలాలు, రెండు మున్సిపాల్టీలకు చెందిన రూ.3,039,500 విలువ గల 110 చెక్కుల ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట్ మున్సిపల్ వైస్ చైర్మెన్ చింత గోపా ల్, బీఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఆంజనేయులు, ఆర్ వెంకటే శ్వర్లు, చక్రపాణి, సత్యం, సుధాకర్, కౌన్సిలర్ సాతని శ్రీశైలం, పట్టణ కార్యదర్శి వీరేశం, జలంధర్, విష్ణు, నవీన్, సలావుద్దీన్, శ్రీధర్ రెడ్డి, కమిల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా
- బోరంచ మంజీరా నది వద్ద ఎత్తిపోతల పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మనూర్

రాష్టం అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా అన్నారు. మండలంలోని బోరంచ మంజీరా నది వద్ద ఎత్తిపోతల పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్టాన్ని గత ప్రభుత్వం ఏమి పట్టించు కోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి పనులు విరివిగా జరుగుతు న్నాయన్నారు. అందులో భాగంగా రూ.430.50లక్షలతో ఎత్తిపోతల పనులు చేపట్టినట్టు చెప్పారు. ఈ పథకం ద్వారా 3400 ఎకరాల భూమి సాగు అవుతుందన్నారు. దాంతో రేగోడ్, మనూర్ మండలాల్లోని రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్పుడు ప్రారంబిచిన పనులు పదేండ్లుగా మూతపడ్డాయని.. వాటిని తిరిగి తమ ప్రభుత్వం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే డా పి.సంజీవ్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, భోజరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





నల్ల పోచమ్మ ఆలయ సందర్శన..

బోరంచ గ్రామ శివారులో ఉన్న ప్రసిద్ధి చెందిన నల్లపోచమ్మ ఆలయాన్ని రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహా, ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే డా పి.సంజీవ్ రెడ్డిలు సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.



ఎంపీని కలిసిన కాంగ్రెస్ మండల నాయకులు

నవతెలంగాణ-న్యాల్‌కల్

పార్లమెంట్ కన్సలైటివ్ కమిటీ సభ్యుడిగా జహిరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్ షెట్కర్ నియామకం అవ్వడం పట్ల న్యాల్‌కల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం నారాయణఖేడ్‌లో ఎంపీ సురేష్ షెట్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి పనుల గురించి ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. ఎంపీని కలిసిన వారిలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, హద్నూర్ మాతంశెట్టి మధుసూదన్, శుక్లవర్ధన్ రెడ్డి, మల్లన్న, వెంకట్ రెడ్డి, మునీర్ తదితరులున్నారు.

నేడు భేల్ భవన్స్‌లో దివాలి మేళ

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని భేల్ టౌన్షిప్‌లో గల భారతీయ విద్యా భవన్స్ పబ్లిక్ స్కూల్లో నేడు(మంగళవారం) మిలాప్ స్నేహ సమ్మేళన్-2024 దివాళి మేళాను నిర్వహిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపల్ ఉమా శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. భారతీయ విద్యాభవన్ పాఠశాలలో ప్రతీయేడు దీపావళి పండుగ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో దీవాలి మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అదే మాదిరిగా ఈయేడు కూడా నేటి సాయంత్రం 3 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మేళా ఉంటుందన్నారు. అందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. సుమారు 110 స్టాల్స్‌తో విద్యార్థులు గేమ్స్ మరియు వివిధ రకాల తినే పదార్థాలను ఏర్పాటు చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భవన్స్ హైదరాబాద్ కేంద్ర చైర్మెన్ గోపాల కృష్ణన్, భేల్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావులు హాజరవుతున్నారన్నారు. విద్యా ర్థులు, తల్లిదండ్రులు, భేల్ ప్రాంతవాసులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 66 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్‌ఓ పద్మజ రాణిలకు విన్నవిస్తూ అర్జీలు అందజేశారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు అనుగుణంగా ప్రభుత్వ కార్యాలయాలు



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య రోడ్డులో నూతనంగా నిర్మించనున్న పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మున్సిపల్ కార్యాలయాలకి సంబంధించిన స్థలాలను స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం పరిశీలించారు. పాఠశాలకు రెండు ఎకరాలు, పోలీస్ స్టేషన్ కు రెండు ఎకరాలు, మున్సిపల్ కార్యాలయానికి రెండు ఎకరాలు కేటాయించడం జరిగిందన్నారు. ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నూతన కార్యాలయాల నిర్మాణం పూర్తయితే ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎమ్మార్వో రాధా, సీఐ నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బోయిని బాలమణి బాలరాజ్, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యూనస్, గ్రామస్తులు గాలిగిరి, యాదగిరి, చౌటకూరి మైపాల్‌రెడ్డి,అధికారులు పాల్గొన్నారు.

కుక్కలు, పందుల బెడద నుంచి ప్రజలను కాపాడాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కంగ్టి మండల కేంద్రంలో కుక్కలు, పందుల బెడదా నుంచి ప్రజలను కాపాడాలని కలెక్టర్ వల్లూరి క్రాంతికి కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మానిక్ మాట్లాడుతూ.. కంగ్టి మండల కేంద్రంలో కుక్కలు పందులు విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నాయన్నారు. వీధి కుక్కలు చిన్నారులు మొదలుకొని పెద్దవారిపైనా మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయన్నారు. ఈ దాడుల్లో గాయపడిన వారికి వైద్యం అందక దూరప్రాంతాలకు పోవాల్సి వస్తున్నదన్నారు. ఇటీవలే సుదర్శన్ అనే వ్యక్తిని అలాగే ఇద్దరు చిన్నపిల్లలపైన కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచాయన్నారు. బయట తిరగాలంటే ప్రజలు భయపడాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. అలాగే గ్రామంలో పందుల బెడదా కూడా తీవ్రంగా ఉన్నదని.. ఇండ్ల పక్కన చేరి మురికి చేస్తుండటంతో ప్రజలు అనారోగ్యలకు గురవుతున్నారన్నారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్య, వీధి లైట్ల సమస్య కూడా ఉన్నదని.. మండల అధికారుల దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తామని చెప్పి ఇప్పటివరకు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా కుక్కల దాడి, పందుల బెడద నుంచి ప్రజల ప్రాణాలు కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ కంగ్టి మండలాధ్యక్షులు దాస్, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్కేపల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని ఎన్కేపల్లి ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి ఎస్.శంకర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీషు చదివించి రాయించారు. గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో తరగతి వారీగా విద్యార్థులకు కనీస సామర్థ్యాలు, తెలుగు, ఇంగ్లీష్ చదవడం, రాయడం అదేవిధంగా గణితంలో చతుర్విధ ప్రక్రియలు వచ్చే విధంగా కృషి చేయాలని, సమయ పాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సంగీత, సిఆర్పి రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేకాట ఆడితే జైలుకే..



నవతెలంగాణ-కంగ్టి

పండుగే కదా అని పేకాట ఆడితే జైలుకు పంపడం తప్పదని కంగ్టి ఎస్ఐ విజయ్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి పండుగ పేరు చెప్పి పేకాట ఆడి కుటుంబాలను ఆగం చేసుకోవద్దు అన్నారు. చిన్న చిన్న గొడవలు పెట్టుకుని స్టేషన్‌కు వచ్చే పరిస్థితి తెచ్చుకోవద్దన్నారు. నూతన పోలీస్ చట్టం ప్రకారం శిక్షలు కఠినంగా ఉంటాయని.. అనవసరమైన గొడవలు పడి కేసులో ఇరుక్కోవద్దన్నారు. పేకాట ఆడుతూ దొరికితే కేసు నమోదు చేసి ఆస్తి జప్తు చేసి ఎంక్వైరీ చేస్తామన్నారు. యువత డ్రగ్స్, గంజాయికి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. దీపావళి పండుగను అందరు ప్రశాంతంగా చేసుకోవాలని కోరారు.

హద్నూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్



నవతెలంగాణ-న్యాల్‌కల్

హద్నూర్ నూతన ఎస్ఐగా రాజశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మనూర్ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతలు పరిరక్షించ డానికి పోలీసులకు మండల ప్రజలు, నాయకులు సహకరిం చాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నా రు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదని హెచ్చరించారు.



స్కూల్ బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-రాయికోడ్

యువ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి కుమారుడు వీరన్న రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని యూసుపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు చిన్నప్పటి నుంచే సేవాభావం అలవాటు చేయా లన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థులు కష్టపడికాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దీపిక,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

'దివాలి విత్ మై భారత్'లో భాగంగా సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-సదాశివపేట

'దివాలి విత్ మై భారత్' ప్రోగ్రాంలో భాగంగా సదాశివపేట పట్టణంలో గల ప్రభుత్వాసుపత్రి వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు సేవా కార్యక్ర మాన్ని సోమవారం చేపట్టారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు వివిధ సేవలు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పల్ డాక్టర్ రత్న ప్రసాద్ మాట్లాడుతూ.. దివాలి విత్ మై భారత్ ప్రోగ్రాంలో విద్యార్థులు సంతోషంగా పాల్గొన్నారన్నారు. రోగులకు సేవలం దించడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ సిద్దులు, సర్వయ్య, లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన



నవతెలంగాణ-జహీరాబాద్

స్థానిక ఆచార్య డిగ్రీ కళాశాలలో ఎంఎస్ఎన్ లాబోరేటరీ వారి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన జాబ్ మేళాకు మంచి స్పందన లభించింది. ఎంఎస్ఎన్ లాబరేటరీ ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణ, హెచ్ఆర్ శంకర్ కొసిరెడ్డిలు ఈ డ్రైవ్‌కు నేతృత్వం వహించారు. టాస్క్(తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) నుంచి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ డ్రైవ్‌కి మొత్తం 28 మంది హాజరు కాగా మూడు రౌండ్లలో నిర్వహించిన సామర్థ్య పరీక్షలో 19 మంది విజేతలుగా నిలిచారు. విజేతలైన అభ్యర్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్, ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణ హెచ్ఆర్ శంకర్ చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్ అందజే శారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థులు అకాడమిక్ పరంగా ముందుండి టాస్క్ ద్వారా వాళ్ల సంపాదించుకున్న నైపుణ్య స్కిల్స్ ద్వారా ఈ ఉద్యోగాలకు ఎంపిక అయ్యారన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్ మాట్లాడుతూ.. తమ కళాశాల క్యాంపస్‌ను ఎంచుకొని ఈ డ్రైవ్ నిర్వహించి తమ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఎంఎస్ఎన్ ల్యాబ్ వారికి, టాస్క్ నిర్వాహకులకి కళాశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, టాస్క్ కో ఆర్డినేటర్ నర్సింలు, అధ్యాపకులు నందుగౌడ్, దత్తు, రమేష్, నికిత, దీపిక, నవీన, ఇస్రాత్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

మరో ఐదు గిన్నిస్ రికార్డులే లక్ష్యంగా ప్రదర్శన



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సీఎస్ఈ పూర్వ విద్యార్థిని (2016-20) శివాలి జోహ్రీ శ్రీవాస్తవ, ఆమె తల్లి కవితా జోహ్రీ శ్రీవాస్తవలు మరో ఐదు కొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డులను బద్దలు కొట్టాలనే లక్ష్యంతో.. ప్రపంచంలోనే అతిపెద్ద ఒరిగామి ప్రదర్శనను గీతం ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేశారు. ఒరిగామితో రూపొందించిన 4,700 కుందేళ్లు, 4,500 తాబేళ్లు, 4,009 నెక్ బో (లాయర్లు మెడకు పెట్టుకునేది) 7,200 కార్లు, 3,730 సీల్ ఫిష్-లను వారు ప్రదర్శించారు. ఈ రికార్డులకు స్వతంత్ర న్యాయ నిర్ణేతలు స్వయంగా చూసి, క్షుణ్ణంగా లెక్కించి ఖరారు చేశారు. ఈ రికార్డుల సీడీలను ఆమూలాగ్రం పరిశీలించాక గిన్నిస్ వరల్డ్ రికార్డులను ప్రకటిస్తారు. ఇంతకు మునుపు శివాలి కుటుంబం దాదాపు 19 గిన్నిస్ రికార్డులు, 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, నాలుగు యూనిక్ వరల్డ్ రికార్డులను సాధించిన విషయం విదితమే. శివాలి కుటుంబం ఈ ప్రయత్నం సఫలం కావాలని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్టాటిస్టిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, పలు విభాగాధిపతులు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.6500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ.. పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు.. తాము కాలేజీలు నడపలేమని దీక్షలు కూడా చేపట్టారన్నారు. మరోపక్క విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు విద్యారంగా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్టానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్‌ను అలాగే స్కాలర్షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని .. ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీగురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనియె డల రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ,రవి, సాయి, స్వప్న, నవీన, కవిత, అపర్ణ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-జిన్నారం

రైతులు దళారులను నమ్మి మోసపోకుండా.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ మాజీ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్ అన్నారు. సోలక్‌పల్లి, వావిలాల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానికులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నదన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి తగిన సహాయ సహకారాలు అందించాలని వ్యవసాయ అధికార బృందాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, మాజీ సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, ఉపాధ్యక్షులు మాదారం కలాలి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ గూడెంలో గాలి పోచమ్మ జాతర



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పెద్దమ్మ గుడి గ్రామంలో గాలి పోచమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలను ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో జిన్నారం మండల పరిషత్ మాజీ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ ముఖ్య అతిథిగా సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిన్నారం మండల పరిష త్ మాజీ ఉపాధ్యక్షులు మద్ది వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-సదాశివపేట

మండల పరిధిలో గల మాలపాడు గ్రామానికి చెందిన రంజిత్(19) తన స్నేహితురాలు పుట్టినరోజు సందర్భంగా సోమవారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల ప్రాంతంలో పుల్కల్‌కు వెళ్లాడు. అయితే రంజిత్ ఆ సమయానికి రావడం పట్ల స్నేహితురాలు తల్లిదండ్రులు కోపంతో అతన్ని మందలించారు. ఈ విషయాన్ని అతడు తన స్నేహితులకు ఫోన్ ద్వారా తెలియజేయగా.. వారు వెంటనే అక్కడికి వెళ్లి రంజిత్‌ను తీసుకెళ్లి అతడి ఇంటి ఆవరణలో వదిలారు. ఈ విషయం ఇంట్లో తెలిస్తే ఏమంటారో అని భయపడి బైక్‌పై మాలపాడు చెరువు వద్దకు వెళ్లిన రంజిత్.. ఫోన్, బైక్‌ను కట్టపై పెట్టి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మహేష్ గౌడ్ తెలిపారు.

నవతెలంగాణ
3
మెదక్
మంగళవారం | 29 అక్టోబర్ 2024 | www.navatelangana.com

పూర్తి అయిన ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారుల పర్యటన

- కలెక్టర్‌ను కలిసిన ట్రైని సివిల్ సర్వీసెస్ అధికారులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీలో గత మూడు రోజులుగా ట్రైనీ కలెక్టర్లు, ఐపీఎస్‌లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్‌లో పర్యటించి పలు శాఖల పనితీరు, విధివిధానాలను పరిశీలించి వివరాలను సేకరించారు. మూడు రోజుల పర్యటనలో 10 మంది ట్రైనీ కలెక్టర్లు,ఐపీఎస్ అధికారులు మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించి పలు కార్యాలయాలను సందర్శించి, అధికారులతో మాట్లాడి వివరాలను సేకరించారు. వీరికి మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పూర్తిస్థాయిలో సహకరించారు. మున్సిపాలిటీలో క్షేత్రస్థాయి పర్యటన ముగించుకొని వెళుతున్న అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వంలోని వివిధ శాఖల పనితీరుపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ట్రైని కలెక్టర్లు,ఐపీఎస్‌లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో మూడు దరఖాస్తులు పరిశీలన



నవతెలంగాణ-నార్సింగి

తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మూడు పిర్యాదులు తహసీల్దార్ షేక్ కరీం తెలిపారు. ఈ సందర్భంగా షేక్ కరీం మాట్లాడుతూ కార్యాల యంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. నార్సింగి గ్రామం నుంచి రెవెన్యూకు సంబంధించిన సమస్యలపై రెండు దరఖాస్తులు, ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఒక దరఖాస్తు వచ్చినట్లు షేక్ కరీం తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని, ఇల్లు మంజూరు కోసం వచ్చిన దరఖాస్తును ఎంపిడిఓ కార్యాలయానికి బదిలీ చేశామన్నారు. ఎంపిడిఓ ఆనంద్‌తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పటాకుల దుకాణదారులు నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ సర్కిల్ పరిధిలోని పట్టణంలో దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసే పటాకుల దుకాణదారులు తప్పనిసరిగా సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులు తీసుకోవాలని సీఐరంగకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చట్టానికి వ్యతిరేకంగా, ఎవరైనా అనుమతి లేకుండా పటాకులు ఇళ్లల్లో, షాపులలో, జన సముదాయాల మధ్య గోదాములలో నిల్వ చేసినా, లైసెన్స్ లేకుండా అనధికార విక్రయాలు జరిపినా చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా బాణసంచా విక్రయించే దుకాణదారులు పోలీసుల సూచనలు, నియమ నిబంధనలను పాటించకపోయినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ కలిగిన వారు దీపావళి సామాగ్రి ఉన్న ప్రదేశాలలో ఫైర్‌సేఫ్టీ కచ్చితంగా పాటించాలని, చట్టాన్ని ఉల్లంఘించినా అటువంటి వారిపై ఉన్నతాధికారుల ఆదేశాలతో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ రంగకృష్ణ హెచ్చరించారు.

కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ట్యాలీ కార్యశాల

నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్ కామర్స్ విభాగం, ట్యాలీ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఒకరోజు కార్యశాలకు సంబధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఇందులో విద్యార్థులకు ట్యాలి కోర్సులో నూతన ధోరణులు, ట్యాలి సర్టిఫికేట్ పొందు విధానం గురించి అవగాహన కల్పించనున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యశాలలో సంస్థ ద్వారా ట్యాలి కోర్సు సాఫ్ట్‌వేర్‌ను ఎలా వినియోగించుకోవాలో విద్యార్థులకు నేర్పించనున్నామని కామర్స్ శాఖాధిపతి డాక్టర్ శరత్ రెడ్డి తెలిపారు. నేటి వ్యాపార రంగంలో ఈ సాఫ్ట్‌వేర్‌కు అత్యంత ప్రాధాన్యత ఉందని, అందుకే ఈ సర్టిఫికెట్ కోర్స్ ప్రవేశ పెడుతున్నామని శాఖాధిపతి తెలిపారు. ఈ కార్యాశాలకు కన్వీనర్‌గా బి.శ్రీనివాస్ వ్యవహరిస్తారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ చంద్ర శేఖర్, శ్రీనివాస్, హరిత, రఫీక్ పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండలంలో చెట్ల తిమ్మయ్య పల్లి గ్రామానికి చెందిన హస్రా బేగం గౌస్ ఖాన్ కూతురు వివాహానికి బీఆర్ఎస్ నాయకురాడు సువర్ణ సురేష్ చారి తన వంతు ఆర్థిక సహాయంగా రూ. 5,000లు అందజేశారు. గ్రామంలో ఎవరికైనా ఆపద వచ్చినట్లయితే తనకు సమాచారమిస్తే ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో జుబేదా బేగం, మదర్ హుస్సేన్, బోనాల బాబు, రియాజ్ ఖాన్, ఇంతియాజ్ ఖాన్, భాస్కర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



నవతెలంగాణ-మెదక్

కన్నబిడ్డల పెళ్లి చేసేందుకు గల్ఫ్ వెళ్లిన ఒక గిరిజన రైతు గుండెపోటుతో మరణించాడు. దీంతో అతని కుటుంబం రోడ్డున పడింది. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. హవేలీఘనపూర్ మండలంలోని సుల్తాన్పూర్ గిరిజన తండాకు చెందిన గిరిజన రైతు రమావత్తు వసరామ్ కొంతకాలం క్రితం సౌదీ వెళ్ళిపోయాడు ముగ్గురు పిల్లల పెళ్లిల్లు చేసేందుకు అప్పులు చేసి సౌదికి వెళితే అక్కడ గుండెపోటు రూపంలో రమావత్‌ను మృత్యువు కభళించింది. పిల్లల పెళ్లిల్లు చేయాలని ఎదురు చేసిన కుటుంబానికి నిరాశే మిగిలింది. ఎలాగైనా తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. రమావత్ మృతదేహాన్ని తిరిగి తెచ్చేందుకు రూ.50 వేలు అప్పులు చేయాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకొని సోమవారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి గౌస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తిరుమల స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆకుల మహేందర్ తండ్రి మరణించడంతో వారి కుటుంబాన్ని ఇఫ్కో మాజీ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, భాస్కరరావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సంపత్ కుమార్, సొసైటీ చైర్మన్ బాపురెడ్డి,మాజీ ఎంపిటిసి బాల్రెడ్డి, లక్ష్మీనారాయణ, డైరెక్టర్ అబ్దుల్ అజీజ్, రంజిత్ గౌడ్, దుబ్బరాజాగౌడ్, కేశల యాదగిరి, అంజాగౌడ్, వెంకటస్వామిగౌడ్, శ్రీనివాస్ గౌడ్, విజయ్, బజార్ స్వామి గౌడ్, రెడ్డి శెట్టి రవీందర్, పాల్గొన్నారు.

రైస్ కుక్కర్ షాక్ తగిలి మహిళ మృతి



నవతెలంగాణ-వెల్దుర్తి

రైస్ కుక్కర్ షాక్ తగిలి మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధి మన్నె వారి జలాల్పూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మన్నె వారి జలాల్పూర్ గ్రామానికి చెందిన కాశ రుక్కమ్మ (53) రోజువారిలాగే అన్నం వండడానికి రైస్ కుక్కర్ పెట్టి స్విచ్ వేసింది. అనంతరం అన్నాన్ని కలుపుతున్న క్రమంలో రైస్ కుక్కర్ షాక్ తగిలి అక్కడే కుప్పకూలి మృతి చెందినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. మృతురాలి భర్త కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు.

పీఆర్సి అమలుపై తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-నార్సింగి

ఉద్యోగ ఉపాధ్యాయులకు రావల్సిన డీఏలను వెంటనే విడుదల చేసి, పీఆర్‌సీ అమలు చేయాలని కోరుతూ మండల తపస్ అధ్యక్షుడు తీగుల్ల స్వామి సభ్యులతో కలిసి తహశీల్దార్ షేక్ కరీంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయడం సరికాదని, క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఉద్యోగ ఉపాధ్యాయులను తీవ్ర అసంతృప్తికి గురి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ సభ్యులు రమేష్, సంతోష్, కిషన్, వెంకటేశ్వర్లు, భాస్కర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



నవతెలంగాణ-కొండపాక

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని మంగోల్ మాజీ సర్పంచ్ పులోజు కిరణ్ కుమార్ చారి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మంగోల్ గ్రా మానికి చెందిన పోచమైన రమేష్‌కు మంజూరైన రూ.42వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ వినతి పత్రం



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కి మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం యూనియన్ జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. ఎన్నికల కంటే ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం రూ.10 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. కానీ అధికారం లోకి వచ్చిన తర్వాత మధ్యాహ్న భోజన కార్మికుల ఉసే ప్రభుత్వం ఎత్తడం లేదన్నారు. విద్యార్థులకు భోజనానికి మెనూ ప్రకారం బిల్లులు సకాలంలో చెల్లించకుండా పెండింగ్‌లో పెడుతున్నదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేరుతో ఉన్న విద్యార్థులను విడివిడిగా బిల్లులు చేస్తున్నదన్నారు. దీంతో మధ్యాహ్న భోజన కార్మికుల అకౌంట్ లోకి మాత్రం కొన్ని మాత్రమే వస్తున్నాయన్నారు. మధ్యాహ్న భోజన వంట నిర్వహణ కోసం పథకం ప్రారంభంలో ఇచ్చిన వంట పాత్రలు పాడై పోయి ఉన్నాయని, వంట చేయడానికి పనికి రావడం లేదన్నారు. అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు కాటన్ యూనిఫామ్ సంవత్సరానికి 2 జతలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఎన్నిసార్లు కోరినా అమలు చేయడం లేదన్నారు. స్కూళ్ళలో ప్రారంభం నుంచి స్కూళ్లు ఊడ్చిన కార్మికులకు కాకుండా ఇప్పుడు కొత్త కార్మికులను స్వీపర్స్‌గా పెట్టుకోవడం సరికాదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు స్కూళ్లు ఊడ్చుతు న్నందుకు వారికే డబ్బులు ఇవ్వాలని కోరారు. పెరుగు తున్న ధరలకనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, మెనూ ప్రకారం బిల్లులు పెంచాలని, పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, బాలమని, సక్కుబాయి, పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు వెంటనే విడుదల చేయాలి

- ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి
- మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా
- ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్



నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్స్‌ను స్కాలర్షిప్స్‌ను వెంటనే విడుదల చేయాల ని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిం చారు. అనంతరం విద్య రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ గేటుకు వినతిపత్రాన్ని అంటించారు. ఈ సందర్భం గా అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు రూ.8 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్ మెంట్స్‌ను స్కాలర్షిప్స్‌ను పెండింగ్‌లో ఉన్నాయన్నా రు. విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుంచి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాంన్నారు. ఇప్పటికే ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు తాము కాలేజీలు నడపలేమని బంద్ నిర్వహించి దీక్షలు చేపట్టారన్నారు. ఇంత జరుగుతున్నా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు విద్య రంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేవన్నారు. అద్దె భవనాల్లో ఉండడం వలన అద్దె చెల్లించక పోవడంతో భవనాల యజమానులు గేట్లకు తాళా లు వేసిన పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలపైన స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్‌ను, స్కాలర్షిప్స్‌ను వెంటనే విడుదల చేయాన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భాను, శివ, రవి, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిది

- నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఉన్నవారికి వరం లాంటిదని పీసీసీ రాష్ట్ర కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యానికి గురైన వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన హనుమాద్రి ఆశిష్ గౌడ్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ 60 వేల విలువ గల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అందజేశారు. అదేవిధంగా రోడ్డు పప్రమాదంలో గాయపడి చికిత్స చేయించుకున్న సదాల ప్రవీణ్‌కు రూ. 29 వేలను అందజేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడారు రోడ్డు ప్రమాదాలు అనారోగ్యానికి గురై వైద్య చికిత్సల ఖర్చుల నిమిత్తం ఆస్పత్రుల్లో పెట్టుకోలేని స్తోమత లేని నిరుపేదలకు సీఎం సహాయ నిధి పథకం వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైఎస్ ఎంపిపి సుధాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, నాయకులు శ్రీశైలం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్ పాల్గొన్నారు.

మెదక్ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర కార్యశాల



నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర విభాగం, ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఒక రోజు కార్యాశాలను నిర్వహించినట్లు డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యశాలలో రియల్ ఎనాలసిస్ అంశంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా ఉస్మానియా విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ సి.గోవర్ధన్, అసోసియేట్ ప్రొఫెసర్ వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గణితంలో అనుసరించాల్సిన మెళకువలను వివరించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు మంచి విశ్లేషణాత్మక జ్ఞానం అవసరమన్నారు. ప్రొఫెసర్ వేణు మాట్లాడుతూ విద్యార్థులు కాలానుగుణంగా వస్తున్న మార్పులను సునిశితంగా గమనిస్తూ, మార్పులకు అనుగుణంగా కొత్త కొత్త విషయాలను తెలుసుకోవడానికి ఆసక్తిని కలిగి ఉండా లని తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకులు వెంకటేశ్వర్లు, పశుపతి శర్మ ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల అధ్యాపకురాలు హరిప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్తు బొత్తు పైసలాట... పోలీసుల వేట

- పోలీసుల అదుపులో 12 మంది, మరికొందరు పరారి
- 6 బైక్ లు, 6 సెల్ ఫోన్లు, 2 ఆటోల పట్టివేత



నవతెలంగాణ-తూప్రాన్

మండల పరిధిలోని ధాతర్ పల్లి గ్రామ శివారులోని మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామానికి వెళ్లే అటవీ ప్రాంతంలో చిత్తుబొత్తు పైసలాటలు ఆడుతున్న స్థావరంపై సి.ఐ రంగక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆకస్మికంగా మెరుపు దాడులు నిర్వహించారు. ఎస్ఐలు సుభాష్ గౌడ్, రాజులతో పాటు పోలీసు సిబ్బందితో కలిసి సి.ఐ రంగక్రిష్ణ పక్కా సమాచారం మేరకు చిత్తు బొత్తు ఆడుతున్న స్థావరాలపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 12 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 25 వేల నగదు, 6 సెల్ ఫోన్లు, 6 బైకులు, రెండు ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా దాతర్‌పల్లిలో చిత్తుబొత్తు పైసలాటను నిర్వహించిన తూప్రాన్‌కు చెందిన గణేష్ సద్దాంలలతో పాటు పట్టుబడిన 12 మందిపై కేసులు నమోదు చేశామని సీఐ తెలిపారు. నిషేధిత ఆటలు ఆడి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని, కుటుంబాలను రోడ్డుపాలు చేయొద్దని సీఐ రంగకృష్ణ సూచించారు.

నిషేధిత ఆటలు ఆడితే జైలుకే

నిషేధిత ఆటలు ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, రౌడీషీట్లను ఓపెన్ చేసి జైలుకు పంపిస్తామని సిఐ రంగకృష్ణహెచ్చరించారు. గత కొంత కాలంగా చేగుంట, మాసాయిపేట, మనోహరాబాద్, తూప్రాన్ మండలాల పరిధిలో గుట్టు చప్పుడు కాకుండా చిత్తబొత్తు పైసలాట కొనసాగుతోందని తమ దృష్టికి వచ్చిందన్నారు. చిత్తు బొత్తు పైసలాటలో చాలా మంది తమ జీవితాలు నాశనం అవుతున్నా, అప్పులు చేసి డబ్బులను చిత్తుబొత్తు పైసలాటలో వెచ్చిస్తున్నారన్నారు. ఇకనుంచి ఇలాంటి నిషేధిత ఆటలను ఎవరు ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

మంజీర ఎఫ్‌పీసీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం



నవతెలంగాణ-నార్సింగి

స్థానిక మంజీరా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ, ఎఫ్‌పీసీ సొసైటీ చైర్మెన్ బక్కన్నగారి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ షేక్ కరీం ప్రారంభించారు. ఈ సందర్భంగా షేక్ కరీం, స్థానిక ఎంపీడీఓ ఆనంద్‌లు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఈ సీజన్లో కూడా రైతులకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని, సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వడ్ల తరలింపులో లారీలు, సంచులు మొదలగు సమస్యలతో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని, దీనికి తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కాపాడే విధంగా, రైతులకు సహకరించే విధంగా వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభన, ఎఫ్.పీ.సీ డైరెక్టర్లు కుమ్మరి నర్సింలు, పాతూరి శ్రీనివాస్ రెడ్డి, టెంకయ్యగారి నరసింహ రెడ్డి, బోయిని ఎల్లం, సీఈఓ సూర్య, అకౌంటెంట్ రాశి, రైతులు నారాయణ్ రెడ్డి, నారాయణ, స్వామి, స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్



నవతెలంగాణ-గజ్వేల్ :కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కట్టుబడి పనిచేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ముందుకు వెళుతుందన్నారు. రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం, సబ్సిడీ గ్యాస్ రూ.500లకే అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోరే పార్టీ కాంగ్రెస్ అని రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

దళారి చేతిలో ధాన్యం



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

తూతూ మంత్రంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ముహూర్తం ఖరారు చేశారు, కానీ తూకం వేయడం మర్చిపోయారు. మండలంలో నాలుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి, మడూర్ పరిధిలో 9 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. శంకరంపేట పరిధిలో నాలుగు సెంటర్లు. చందంపేట పరిధిలో ఐదు సెంటర్లు, జంగరాయి పరిధిలో ఐదు కొనుగోలు సెంటర్లు ప్రారంభించారు. ఐకెపి ద్వారా ఐదు కొనుగోలు సెంటర్‌లను ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు ఏ సెంటర్‌లలో కూడా తూకం వేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విధి లేని పరిస్థితులలో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన అవసరం ఏర్పడినది. మండలంలో సోమవారం ఆయా గ్రామాలలో వెలసిన కొనుగోలు కేంద్రాల వద్ద దళారులు యదేచ్ఛగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేయక ఆలస్యం చేయడంతో, తెచ్చిన అప్పులు తీర్చలేక కోత మిషన్లకు డబ్బులు ఇవ్వలేక తప్పని పరిస్థితులలో వచ్చినకాడికి లెక్కని దళారులకు అమ్ముతున్నారు. ఇకనైనా ప్రభుత్వం చొరవ చూపి కొనుగోలు సెంటర్లలో వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు. ఆయా కొనుగోలు సెంటర్ల అధ్యక్షులను వివరణ కోరగా రైస్ మిల్లులను అలాట్మెంట్ ఇవ్వలేదని తెలియజేశారు.

దళారుల పాలవుతున్న ధాన్యం

- కొనుగోలు కేంద్రాలు ఏర్పాటులో అధికారుల నిర్లక్ష్యం



నవతెలంగాణ-మెదక్ రూరల్

పరిధిలో గల తిమ్మక్క పల్లి తాండ రైతులు తాము పండించిన వరి ధాన్యం అమ్ముకోవడానికి ప్రభుత్వం తరపున కొనుగోలు కేంద్రాలు ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదు. అకాల వర్షాలతో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తమ పంటను దళారులకు క్వింటాలుకు రూ.2000 చొప్పున అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం చెల్లించే మద్దతు ధరకన్నా తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. దిక్కు తోచని పరిస్థితుల్లో రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారని రైతు గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

- పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహసీల్దార్



నవతెలంగాణ-వెల్దుర్తి

ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం చెందిందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మాసాయిపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ జ్ఞాన జ్యోతికి తపస్ రాష్ట్ర కార్యదర్శి దుబ్బాసు భాస్కర్ జిల్లా సీనియర్ ఉపాధ్యాయులు రంగారెడ్డి తపస్ మాసాపేట మండల అధ్యక్షుడు భద్రయ్యతో కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచినా ఉపాధ్యాయుల ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదన్నారు. తాము రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు సమస్యలను విన్నవించుకున్నా పరిష్కరించడంలో విఫలం చెందారన్నారు. ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు నాలుగు డీఏలు, పిఆర్‌సీ,లు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రఘూన్సీ రాజేశ్వరరావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- తహశీల్దార్‌కు వినతి పత్రం



నవతెలంగాణ-కౌడిపల్లి

ఉపాధ్యాయులపెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలంటూ టీపీయూఎస్ జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, నర్సాపూర్ డివిజన్ ఇంచార్జ్ ప్రభాకర్ గౌడ్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహశీల్దార్ ఆంజనేయులకు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నేటికి సంవత్సరం కావస్తుందన్నారు. ఉపాధ్యాయులకు అందాల్సిన పెండింగ్ బిల్లులు, డీఏలు, పీఆర్సిలను వెంటనే ప్రకటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాసు, ప్రభాకర్, చంద్రశేఖర్, దశరథ, జగదీష్, పిడి రమేష్, శ్రీకాంత్ శర్మ, ప్రవీణ్ కుమార్, కృష్ణంరాజు, రమేష్, పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- తపస్ మండల అధ్యక్షుడు నర్సిములు



నవతెలంగాణ-పాపన్నపేట

100 రోజుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీలు నెరవేర్చడం లేదని మండల శాఖ అధ్యక్షులు మంగ నర్సిములు ఆరోపించారు. సోమవారం తహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందరోజులలో పెండింగ్లో ఉన్న డిఏ, పీఆర్‌సీ, పెండింగ్ బిల్లులు పరిష్కారం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. వచ్చిన తర్వాత కేవలం ఒకే ఒక డీఏ మంజూరు చేయడం హాస్యాస్పదమన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాంప్రదాయబద్ధంగా రావలసిన డీఎను సైతం రాజకీయం చేయడం చాలా ధారుణమని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, జిల్లా బాధ్యులు ప్రసాద్ రెడ్డి, రాజశేఖర్, నర్సింలు, యాదయ్య ఉపాధ్యాయులు రమేష్, రాజేష్ కుమార్, గుజ్జరి శ్రీహరి, రవికాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు పలు సూచనలు

- జిల్లా ఎస్పీ



నవతెలంగాణ-పాపన్నపేట

మండల పరిధిలో నెలకు 5 చొప్పున రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు, జరుగుతున్నాయని, వీటి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటా మని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. పోలీస్ స్టేషన్ పర్యవేక్షణలో భాగంగా సోమవారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022లో 60. 2023లో 54. 2024 అక్టోబర్ వరకు 47. రోడ్డు ప్రమాదా లు ఆత్మహత్యలకు సంబంధించిన కేసులు నమోదు అయ్యా యన్నారు. ఆత్మహత్యలు నీటి ప్రమాదాలు తగ్గించడానికి ఏడుపాయల ప్రాంతంలో ప్రత్యేక పోలీసులను రద్దీగా ఉన్న రోజులలో కేటాయిస్తామన్నారు. ముఖ్యంగా నది పరివాహక క్షేత్రంలో నీటి ప్రమాదాలు వివరించడానికి పోలీస్ శాఖ నీటిపారుదల శాఖ రెవెన్యూ శాఖతో సమన్వయం చేసి ప్రత్యేక గజఈ తగాలతో పాటు అందుబాటులో బోట్ ఉండే విధంగా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. ప్రతి ఏటా తనిఖీలో భాగంగానే తానాలు తనిఖీ చేసి గత మూడు సంవత్సరాల క్రైమ్ రేటు పరిశీలించి, క్రైమ్ తగ్గే విధంగా సిబ్బందికి తగు సూచనలు చేస్తామన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై సార శ్రీనివాస్, ఏఎస్ఐ సంగయ్య, రైటర్ నర్సింలు, రిసెప్షన్ చింటూ భాయ్, భాగ్యలక్ష్మి నాగలక్ష్మి, ప్రవీణ్, శివ తదితరులు ఉన్నారు.

జిల్లా కాంగ్రెస్ సేవాదల్ సోషల్ మీడియా ఇంచార్జి నియామకం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ సోషల్ మీడియా ఇన్చార్జిగా చేర్యాల మండలం తాడూరు గ్రామానికి చెందిన బొడిగె మహేష్ గౌడ్‌ను నియమిస్తూ సేవాదళ్ జాతీయ కన్వీనర్ ప్రవీణ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బొడిగె మహేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తానని తెలిపారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
మంగళవారం | 29 అక్టోబర్ 2024 | www.navatelangana.com

పశుగణన సేకరణ కొరకు రూపకల్పన చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

పశువుల సమగ్ర సమాచారం అందించి పశుగణన రంగ పథకాల రూపకల్పనకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి రైతులకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో 21వ అఖిల భారత పశుగణన తెలంగాణ పోస్టర్‌ను పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 వరకు 4 నెలలు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ అధికారులు ఇంటింటికి తిరిగి పశువుల వివరాలను సేకరిస్తారని ఈ సేకరణలో పశువులతో పాటు గొర్రెలు, మేకలు, పందులు, కుక్కలు, కోళ్ల వివరాలను కూడా సేకరిస్తారని అన్నారు. పశుగణన పూర్తయిన తర్వాత వాటి సంఖ్య ఆధారంగా వ్యాక్సిన్లు, సబ్సిడీ దాన, ఇతర పథకాల రూపకల్పన ప్రభుత్వానికి సులభంగా అవుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు అధికారులకు వారి పశువుల పూర్తి వివరాలను అందించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్.జగత్ కుమార్ రెడ్డి, పశువర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణాన్ని సందర్శించిన వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణ సందర్శనలో భాగంగా 5 వ వార్డుల్లో కౌన్సిలర్ వినోద్ గౌడ్‌తో పర్యటించి చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేయు విధానంను 11 పురపాలక సంఘాల కమిషనర్‌లు, అధికారులు పరిశీలించారు. పట్టణ మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ కమిషనర్ల బృందాన్ని వివిధ ప్రాంతాలకు తీసుకువెళ్లి వాటిని వివరించారు. బుస్సాపూర్‌లోని రిసోర్స్ పార్క్‌లోని బయోగ్యాస్, బయో మైనింగ్, ఇన్సినరెటర్ నిర్వహణను పరిశీలించారు. స్లాటర్ హౌజ్ నిర్వహణను పరిశీలించారు. హౌసింగ్ బోర్డ్ వద్ద ఉన్న ఐటీసీ వావ్ ఈ శ్రీ ఫౌండేషన్ పొడి చెత్త సేకరణ కేంద్రాన్ని సందర్శించారు. కమర్షియల్ వేస్ట్ సేకరించే బాసిల్ ఫౌండేషన్ కేంద్రాన్ని సందర్శించారు. స్వచ్ఛ బడిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


మద్దూరు తహసీల్దార్‌గా రహీం



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు తహసీల్దార్‌గా ఎండి ఏజీ రహీం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా వైరా మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన ఆయన ప్రమోషన్ పై మద్దూరు మండల తహసిల్దార్‌గా వచ్చారు. మద్దూరు తహసిల్దార్‌గా పనిచేసిన సంజీవ్ కుమార్, దుబ్బాక మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు.

దొంగతనం నేరం మోపరని మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య




నవతెలంగాణ-రాయపోల్

ఈతకళ్ళు దొంగతనం చేశారని నేరం మోపి జరిమానా విధించడంతో తీవ్ర మనస్తాపం చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దౌల్తాబాద్ మండలం ముత్యంపేట గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. దౌల్తాబాద్ పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ముత్యాల ఆంజనేయులు(34) గత కొంతకాలంగా ముంబాయికి వలస వెళ్లి అక్కడే పని చేసుకుంటూ ఉంటున్నాడు. 15 రోజుల క్రితం సొంత గ్రామం ముత్యంపేటకు వచ్చాడు. ఈ నెల 24న పంచమి పరుశరాములు, తోడంగి రామచంద్రంతో పాటు ముత్యాల ఆంజనేయులు గ్రామంలోని ఈతవనంలో ఈతకళ్ళు దొంగతనం చేశారని నేపముతో గ్రామానికి చెందిన తోడంగి ఆంజనేయులు, తోడంగి స్వామి, తోడంగి కరుణాకర్, తోడంగి చంద్రం, ఈరంగారి ఎల్లం, తోడంకి ముత్యం, తోడంగి స్వామి, తోడంగి పరశురాములు కలిసి ఈ నెల 25వ తేదీన గ్రామపంచాయతీ వద్ద పంచాయతీ నిర్వహించి ముగ్గురిని చితకబాదరు. రూ.2 వేల జరిమానా విధించారు. ఈ సంఘటనతో చెయ్యని నేరాన్ని తనపై మోపరని తీవ్ర మనస్తాపంచెందిన ఆంజనేయులు సోమవారం సాయంత్రం తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆంజనేయులు మృతికి కారణమైన 8 మందిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని మృతుడి సోదరుడు ముత్యాల రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ తెలిపారు.

సమస్యలు పక్కదారితో రాజకీయం


- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జీడిపల్లి బాగారెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఎన్నో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత హామీలను మరిచి సమస్యలను పక్కదారి పట్టించి రేవంత్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జీడిపల్లి బాగిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కనీసం రబీ సీజన్ లోనైనా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, తర్వాత మాట మార్చిందన్నారు. దేవతలపై ప్రతిజ్ఞలు చేస్తూ ఆరు నెలల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు. ఇప్పుడు హామీలన్నీ ఎక్కడ పోయాయని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం వృద్ధులకు రూ.4 వేలు, మహిళలకు రూ.2500 తక్షణమే అమలు చేయాలని, అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, మిగతా హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

తప్పిపోయిన మహిళను కుటుంబ సభ్యులకు అప్పగింత



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గుండమైన విమల (45) తన భర్త నర్సయ్య, తన కుమారుల తోపాటు హైదరాబాదులోని అంబర్ పేటలో నివసాముటుంది, ఈమె మానసిక స్థితి సరిగా లేనందున ఐదు రోజుల క్రితం షాప్‌కు వెళ్లి వస్తా అని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వచ్చి గుర్తుతెలియని బస్సులు ఎక్కుతూ దిగుతూ ఆదివారం సాయంత్రం మర్కుక్ మండలంలోని పాతూరు గ్రామానికి వచ్చింది. గ్రామంలో ఆమెను గమనించిన గ్రామస్థులు సోమవారం ఉదయం మర్కుక్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వెంటనే పాతూరు గ్రామానికి చేరుకుని ఆమెతో మాట్లాడి ఆమె వివరాలు సేకరించి ఆమె కొడుకు వెంకటేష్‌కి ఫోను ద్వారా సమాచారం అందజేశారు. దీంతో వెంకటేష్ మర్కుక్ పోలీస్ స్టేషన్‌కు రావడంతో మర్కుక్ ఎఎస్ఐ రవీందర్, కానిస్టేబుల్‌లు మహిళను అప్పజెప్పారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ- రాయపోల్

ద్విచక్ర వాహనం అదుపుతప్పి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ఢీకొట్టగా వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామ శివారులో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మిరుదొడ్డి మండలం అందే గ్రామానికి చెందిన ఎం.గణేష్ దౌల్తాబాద్ మండలం దొమ్మాట నుంచి చెప్యాల వైపుకు వెళుతుండగా దొమ్మాట గ్రామ శివారులో మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ గద్దెకు ఢీకొనడంతో విద్యుత్ షాక్ తగిలి కుడి చేయి కాలిపోయింది. స్థానికులు గమనించి దౌల్తాబాద్ 108 వాహనానికి సమాచారం అందించారు. 108 వాహన పైలెట్ నర్సింలు, టెక్నీషియన్ దేవేందర్‌లు ప్రథమ చికిత్స అందించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



నవతెలంగాణ-కోహెడ

ప్రభుత్వ పాఠశాలల్లోనె విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈవో ఆర్.పద్మయ్య అన్నారు. సోమవారం మండలంలోని గుండారెడ్డి పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు హైద్రాబాద్‌కు చెందిన బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ.50 వేల విలువగల కంప్యూటర్, ప్రింటర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన రావాలనే ఉద్దేశంతో కంప్యూటర్‌ను పాఠశాలలో ఏర్పాటు చెసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించేందుకు తల్లిదండ్రులు మక్కువ చూపించాలని కోరారు. అనంతరం బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు నేదునూరి కనకయ్య, భోగి గంగాను గ్రామస్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భూపాల్‌రెడ్డి, ఏఏపీసీ చైర్మెన్ లాస్య మాజీ సర్పంచ్ అశోక్‌రెడ్డి, సుతారి కనకయ్య, గ్రామస్థులు నరాల కోటేశ్వర్, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, గణేష్, ప్రభాకర్, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్జీటీయూ జిల్లా కార్యవర్గ ఎన్నిక




నవతెలంగాణ-గజ్వేల్

సెకండరీ గ్రేడ్ టీచర్ యూనియన్ సిద్దిపేట జిల్లా శాఖ ఎన్నికలు గజ్వేల్‌లోని ఒక స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా శ్రీరామ్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జోగన్న గారి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బోడ వేణు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా మంజుల ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం, ఎమ్మెల్సీ అభ్యర్థి సంకినేనీ మధుసూదన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, 317 జీవో బాధితులు అందరికీ షరతులు లేకుండా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతుకు ప్రయోజనం లేని మార్కెట్ యార్డు


- ఎవరి ప్రయోజనాల కోసం పత్తి మార్కెట్



నవతెలంగాణ-గజ్వేల్

ఎవరి ప్రయోజనాల కోసం పత్తి మార్కెట్‌ను నిర్మాణం చేపట్టి చేతులు దులుపేసుకున్నారు. కాంట్రాక్టుల కోసం మార్కెట్ యార్డును నిర్మించినట్లు కనిపిస్తుంది. ఊరుర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్న ప్రస్తుతం ఉన్న మార్కెట్‌ను పత్తి మార్కెట్‌గా ఏర్పాటు చేస్తే సరిపోయేది అని, కానీ గత ప్రభుత్వంలో పత్తి మార్కెట్ యార్డును నిర్మించి నప్పటికీ వినియోగంలోకి తీసుకురాలేదు. దీంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది. ఎందుకు నిర్మించారో నిర్వాణ ఎందుకు మార్చారో తెలియటం లేదు. పత్తి మార్కెట్‌ను ఇందులోనే నిర్వహించాలని భావించి గత ప్రభుత్వం ఈ మార్కెట్ను పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో నిర్మాణం చేపట్టింది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు అందుబాటులోకి తీసుకురాలేదు. పట్టణానికి దూరంగా ఉండటం వల్ల యసనాలకు, ఆసాంఘిక కార్యక్రమాలకు వేదికగా మారింది. రాత్రి వేళలో గార్డు ఉంటున్నప్పటికీ సాయంత్రం అంతా ఆ వైపు వెళ్లే ద్విచక్ర వాహనాలు, వాహనదారులు అక్కడ సిట్టింగులు ఏర్పాటు చేసుకుంటున్నారు. పూర్తిగా షెడ్డూలు కలిగిన ఉన్న అది గడ్డి పిచ్చి మొక్కలతో నిండిపోయింది. గత ప్రభుత్వంలో పత్తి రైతుల సౌకర్యార్థం కేసీఆర్ ఈ పత్తి మార్కెట్ నిర్మాణంకి కావాల్సిన నిధులను మంజూరు చేశారు. సిద్దిపేట జిల్లాలోని అతిపెద్ద మార్కెట్ యార్డు 17 ఎకరాల్లో రైతుల నుంచి తీసుకొని రూ.1.30 కోట్లతో అన్ని సౌకర్యాలు కల్గిన పత్తి మార్కెట్‌ను నిర్మించారు. మార్కెట్ భవనం, రైతులకు షెడ్లు, ప్లాట్ ఫామ్‌తో పాటు మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. రైతులకు తాగునీటి కోసం బోరు బావి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇప్పటివరకు సంబంధిత శాఖ అధికారులు అటువైపు చూడలేదు. ఐదారు జిన్నింగ్ మిల్లులు ఉండటంతో మార్కెట్ యార్డ్ ఇక అవసరం లేదని వదిలేశారు. రైతుల పత్తి నేరుగా సీసీఐ సైతం జిన్నింగ్ మిల్లుల వద్దనే కొనుగోలు గత ఏడాది జిన్నింగ్ మిల్లుల వద్దనే కొనుగోలు చేసింది. గజ్వేల్ పాత తాలూక పరిధిలో సుమారు లక్ష వరకు పత్తి సాగును రైతులు చేస్తుంటారు. గజ్వేల్ నియోజకవర్గంలో 9 మండలాలతోపాటు చేర్యాల, దుబ్బాక, రామాయంపేట, నర్సాపూర్ తదితర ప్రాంతాల నుంచి పత్తిని తీసుకొచ్చి విక్రయించుకుంటారు. ప్రతి ఏడాది సుమారు 7 లక్షల వరకు పత్తి దిగుబడి వస్తుందని రైతులు చెప్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, నూతన మార్కెట్ పాలకవర్గం దృష్టి పెట్టి పత్తి మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

త్వరలోనే అందుబాటులోకి తెస్తాం



త్వరలోనే గజ్వేల్ పత్తి మార్కెట్లో ఇతర ధాన్యం కొనుగోలను చేపట్టేందుకు పరిశీలన చేస్తున్నాం. రైతులకు అన్ని సౌకర్యాలు ఉన్నాయి. జిన్నింగ్ మిల్లులు ఉండటంవల్ల పత్తి మార్కెట్లో క్రయవిక్రయాలు జలపడం లేదన్నారు. ఇతర పంటల కొనుగోలు కేంద్రాలను ఇక్కడనే ఏర్పాటుకు ప్రయత్నం చేస్తాం.

-కార్యదర్శి జాన్ వెస్లీ

రాజకీయ పునరావాసంగా మారిన శాసనమండలి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ



నవతెలంగాణ-గజ్వేల్

ఎన్నో ప్రమాణాలు, ఎన్నో వాగ్దానాలతో శాసనమండలికి వస్తున్న పట్ట భద్రులు, ఇతర ఎమ్మెల్సీలకు ప్రస్తుతం శాసనమండలి పునరావాసం కేంద్రంగా మారినది ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ అన్నారు. గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ప్రసన్న హరికృష్ణ తన ఉద్యోగానికి సోమవారం రాజీనామా చేసి స్థానిక ప్రిన్సిపాల్ కమల క్రిస్టియన్‌కు అందించారు. అనంతరం కళాశాల బయట స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నిక అయిన తర్వాత ఎమ్మెల్సీలు, నిరుద్యోగుల సమస్యను ఎత్తడం లేదన్నారు. శాసన మండల సభ్యుల గొంతు మండలికి వెళ్ళగానే మారిపోతుందని తెలిపారు. నిరుద్యోగ సమస్యలపై పోరాడేందుకు తన ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శాసన మండలి సభ్యునిగా తనను గెలిపిస్తే శాసనమండలిలో నిరుద్యోగుల సమస్యలపై గొంతు ఎత్తుతానన్నారు. శాసనమండలిలో ఎలాంటి స్ఫూర్తి కనిపించడం లేదని ఆయన అన్నారు. తన పట్ట భద్రుల పరిధిలో 271 మండలాలు ఉన్నాయని అంతట పర్యటించి నిరుద్యోగ తోపాటు ఉద్యోగ సమస్యలను తెలుసుకొని ముందుకు సాగుతానని, తనను గెలిపిస్తే పరిష్కారం కోసం పోరాటం సాగిస్తానని హామీ ఇచ్చారు. 2025మార్చిలో జరిగే పట్టబద్రుల ఎన్నికల్లో తనను దీవించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరి మద్దతు కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. శాసనమండలి నీ విద్యావంతులతో కూడిన మేధావులకు వేదికగా మార్చే ప్రయత్నం చేస్తానని అన్నారు. దీనికి మీరంతా తన వెంట ఉండాలని కోరారు.

ప్రభుత్వాలు హామీలను నిలబెట్టుకోవాలి

- ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా పోరాటాలే మార్గం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి




నవతెలంగాణ-మిరుదొడ్డి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి అన్నారు. సోమవారం మహాసభ ప్రారంభ సూచనగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిర్లక్ష్యం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ధనవంతుల నుంచి నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు అకౌంట్లో వేస్తానని చెప్పిన, స్వామినాథం కమిషన్ సిఫారసుల అమలు చేస్తానని వాగ్దానం చేసి ఎన్నికల తర్వాత వాటి ఊసేత కుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు చేసి ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు రూ.2 లక్షల వరకు రుణాలు అందరికి మాఫీ చేయలేదని మండిపడ్డారు. రైతుబంధు ఇప్పటివరకు రైతులకు వేయలేదని, మహిళలకు ఆర్భాటంగా ప్రకటించిన మహాలక్ష్మి పథకం కింద రూ.2500 అమలు కాలేదని, రూ.500 గ్యాస్ పథకం కూడా మొత్తం కుటుంబానికి రావడం లేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాగ్దానాలు గానే మిగిలేనాయే తప్ప ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని అన్నారు. రైతులకు అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. లేనిచో రైతులను ఏకం చేసి పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మిరుదొడ్డి గ్రామంలో నెలకొన్న వీధిలైట్ల సమస్య, డ్రైనేజ్, దోమల నివారణ చర్యలు చేపట్టాలని వీటితోపాటు గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యపై పార్టీ నిరంతరం పోరాటం చేయాలని ఈ మహాసభ తీర్మానం చేసిందన్నారు. ఈ మహాసభలో మద్దెల అంజయ్యను శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోనారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మద్దెల అంజయ్య, పాడేటి భిక్షపతి, మద్దెల శంకరయ్య, మద్దల లక్ష్మయ్య, పాడేటి సాయిలు, సత్తిరెడ్డి, మ్యాదరి రాములు, దార రమేష్, పర్శరాములు, మత్తవ్వ, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో మోదీ ప్రభుత్వం

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

దేశంలో బీజేపీ ప్రభుత్వం వన్ నేషన్ వన్ ఎలక్షన్ పేరుతో రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో మోదీ ప్రభుత్వం, దీంతో దేశ ప్రజలను నిరంకుశ పాలన వైపు తీసుకెళ్తుందని, దేశ ప్రజల సమైక్యతకు కావలసింది వన్ క్యాస్ట్ వన్ నేషన్ అని, భారత రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని, రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం సిద్దిపేటలో స్థానిక కేవీపీఎస్ జిల్లా ఆఫీసులో మరాటి కృష్ణ మూర్తి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి, కులం మతం భాషా ప్రాంతం అతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు. ప్రాచీన మనువాద సంస్కృతి సైద్ధాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసనల్లోని బీజేపీ ఆ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించటానికి కుట్రలు కుతంత్రాలు చేస్తుందని, ఆ సామాజిక శక్తులు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు .చట్టం ముందు అందరూ సమానులేనని భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 పేర్కొంటుందని చెప్పారు. భారత రాజ్యాంగం భారతీయులందరికీ అర్థమయ్యే రోజు రావాలన్నారు. కేవలం న్యాయ శాస్త్ర విద్యార్థులు న్యాయవాదులకు మాత్రమే రాజ్యాంగం అర్థం కావడం ద్వారా దేశ ప్రజలందరూ మత చాందస మూఢవిశ్వాసాల మాటల జీవించాల్సి వస్తుందన్నారు. మత రాజ్యాలన్నీ చీకటి రాజ్యాలు అయితే భారత రాజ్యాంగం సర్వసత్తాక గణతంత్ర సామ్యవాద సోషలిస్టు భావాలను సంతరించుకుందని చెప్పారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్న ఆర్ఎస్ఎస్ బీజేపీ అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రశ్నిస్తే నేరంగా భావిస్తున్న రోజులని ప్రశ్నించిన మేధావులైన దబెల్కర్ ఫన్సారే, కల్బుర్గి, గౌరీ లంకేష్ వంటి మేధావులను 10 ఏళ్ల కాలంలో సంఘపరివార శక్తులు పొట్టలు పెట్టుకున్నాయని చెప్పారు. మతాన్ని దేవుని రాజకీయాలతో నిలితం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా బీజేపీ, ఎంఐఎం పబ్బం గడుపేసుకుంటున్నాయని తద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. చరిత్ర పాఠ్యాంశాల్లో భగత్ సింగ్ అంబేద్కర్ వంటి మహనీయుల చరిత్రలను చెడిపేసే విధంగా ఎన్సీఈఆర్టీ నుంచి తొలగిస్తుందన్నారు. ప్రస్తుత దేశానికి మతోన్మాద గండం పొంచి ఉందని రాజ్యసభ స్థానాల్లో రిజర్వేషన్ల తో పాటు ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వారా సామాజిక న్యాయానికి బాట వేయాలని కోరారు. ఎస్సీలలో క్రిమిలేయర్ పెట్టాలనే వాదనను ఆయన తిప్పి కొట్టారు. అట్టడుగు తరగతుల అభివృద్ధి ఉత్పత్తి శక్తుల శ్రమ సంస్కృతికి విద్యార్థి యువతరం కట్టుబడి ఉండాలని శ్రమను గౌరవించడమే దేశభక్తి అని పిలుపునిచ్చారు. అసమానతల సమాజాన్ని అంతం చేయడం ద్వారా రాజ్యాంగ యొక్క ఉన్నత్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కిలి బాలకిషన్, కాముని గోపాలస్వామి, ఉపాధ్యక్షులు ముత్యాల ప్రభాకర్, మరాటి కృష్ణమూర్తి, దర్శనం రమేష్, కర్రెల ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- ఆర్బీఐ డిప్యూటీ అంబుడ్స్ మన్ కళ్యాణ్ చక్రవర్తి
- లావాదేవీల పై ఎలాంటి అనుమానాలు ఉన్న బ్యాంకును సంప్రదించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

బ్యాంకు వారు ఎవరూ ఫోన్ చేసి ఖాతాదారుల డీటెయిల్స్ అడగరని, ఆన్ లైన్ లావాదేవీలు నిర్వహించినప్పుడు మనము డబ్బులు పంపించేవారిని నిర్ణయించుకున్న తర్వాతనే డబ్బులు పంపించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆర్‌బీఐ డిప్యూటీ అంబుడ్స్ మన్ కళ్యాణ్ చక్రవర్తి ప్రజలకు సూచించారు. సోమవారం యూనియన్ బ్యాంక్ శిక్షణ కేంద్రంలో నేషనల్ సైబర్ సెక్యూరిటీ అవేర్నెస్ మంత్ కార్యక్రమంలో భాగంగా సైబర్ సురక్షిత్ భారత్ అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్బీఐ నోట్లను ముద్రించడంతోపాటు, బ్యాంకుల పనితీరును పరిశీలిస్తుందని, బ్యాంకులకు బ్యాంకుగా వ్యవహరిస్తుందని, వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు. స్మార్ట్ ఫోన్లు వచ్చిన తర్వాత ఆన్ లైన్ లావాదేవీల వల్ల చాలామంది ప్రజలు మోసపోతున్నారన్నారు. అందిన కాడికి దోచుకోవడానికి వివిధ రూపాల్లో మనల్ని భయపెట్టడానికి సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తారని, ఒకవేళ మనము అనుకోకుండా మోసపోతే వెంటనే బ్యాంకును సంప్రదించాలని, 1930, 14448 నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలియజేయాలని సూచించారు. స్మార్ట్ ఫోన్‌కు మనకు తెలియని లింకులు వస్తే ఓపెన్ చేయవదని సూచించారు. ఏటీఎం కార్డు పిన్ నెంబర్‌ను ఎవరికి చెప్పవద్దని, ఎవరైనా ఓటీపీలు పంపించి చెప్పాలని అడిగితే చెప్పకూడదని సూచించారు. ఆర్బీఐ అధికారులు లోకేష్, కిరణ్ కుమారులు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఆన్ లైన్ మోసాల వివరాలను వివరించారు. లావాదేవీలపై ఏదైనా సమస్య ఉంటే సంబంధిత బ్యాంకులో ఫిర్యాదు చేయాలని, 30 రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే, అంబుడ్స్ మన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ వికాస్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రస్తుతం జరుగుతున్న మోసాలపై ఆర్బీఐ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం, చైతన్యం చేయడం అభినందనీయమన్నారు. ఎల్‌డీఎం హరిబాబు మాట్లాడుతూ జిల్లాలో158 బ్యాంకులో బ్రాంచ్‌లు ఉన్నాయని, రూ.14,500 కోట్ల బిజినెస్ జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛతే హి సేవా లో భాగంగా పరిశుభ్రతపై వివరించారు. ఈ కార్యక్రమంలో అర్ సెట్ డైరెక్టర్ రాజలింగం, యూనియన్ బ్యాంక్ రీజినల్ డిప్యూటీ మేనేజర్ రాఘవ, మున్సిపల్ కార్మికులు, టోల్గేట్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆరబెట్టిన తర్వాతనే కొనుగోలు కేంద్రాలకు వడ్లు





నవతెలంగాణ-మర్కుక్

రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాతనే కొనుగోలు కేంద్రానికి వడ్లను తీసుకువచ్చి కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సహకరించాలని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో ఆయన ఐకేపీ ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, శివారు వెంకటపూర్ లో ఐకేపీ ఎంపీఎం ప్రసాద్, సీసీలు కవిత, కనకయ్యతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం మ్యాచ్యర్ 17 శాతం వచ్చే విధంగా రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు మొదటి గ్రేడ్ కు రూ. 2320, రెండవ గ్రేడ్ కు రూ. 2030 మద్దతు ధర ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లకు రూ.500 బోనస్ ప్రకటించడం హర్షించ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్, మాజీ ఎంపీటీసి నరేందర్, మాజీ ఉపసర్పంచులు కుమ్మరి కనకయ్య, కొండల్ రెడ్డి, మహిళా సంఘాల సభ్యలు నాగమణి, దివ్య, వినోద, శంకరమ్మ, కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, నాయకులు బబ్బూరి మల్లేశం గౌడ్, పత్తి నర్సింలు యాదవ్, తదితరులున్నారు

మనసున్న మారాజు

- కన్నీరు పెట్టిన కొలుగురు
- మాజీ ఎంపీపీ మల్లం రాజు మృతి పట్ల పలువురు సంతాపం





నవతెలంగాణ-గజ్వేల్

రాత్రి పగలు అనే తేడా లేకుండా గజ్వేల్ మండలంలో ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటు లో ఉండి క్షణాల్లో ఇంటికి చేరుకునే పని చేసే మనసున్న మారాజు అంటూ గ్రామంలో సోమవారం ప్రజలు కన్నీరు పెట్టుకోవడం కనిపించింది. కుల మతాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉండి సేవలం దించే వారని గుర్తు చేసుకున్నారు. మంచి ప్రజాప్రతి నిధిగా మంచి మనిషిగా పేరు ప్రతిష్టలు తెచ్చుకున్న గజ్వేల్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు, కొలుగూ రు తాజా మాజీ సర్పంచ్ మల్లం రాజు(54) ఆదివా రం రాత్రి మృతి చెందారు. గత కొంతకాలంగా క్యాన్స ర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం కర్ణాటక రాష్ట్రంలో ఓ గ్రామానికి వెళ్లిన ఆయన ఆదివారం రాత్రి ఆకాశమితంగా మృతి చెందారు. మల్లం రాజు మృతిని గ్రామస్తులు, వివిధ పార్టీ నాయకులు తట్టుకోలేకపోతున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అందరితో కలుపుకోలుగా ఉండి గజ్వేల్ మండలంకు ఎంపీపీ, కొలుగురు గ్రామానికి సర్పంచ్‌గా సేవలందిం చారు. దీంతో గ్రామం శోకసముద్రంలో మునిగింది. గజ్వేల్ పాత తాలూకా నుంచి అనేక గ్రామాల ప్రజలు, నాయకులు కార్యకర్తలు, ప్రజా సంఘాల నేతలు గ్రామా నికి కదిలివచ్చి నివాళులర్పించారు. తనకు లేకున్నా ఇతరులకు ఆదుకునే గుణగణం ఉన్న నేతగా పేరు ఉన్నది. 1998 నుంచి తమకు పరిచయమని అప్పటి నుంచి కూడా మంచి నాయకుడిగా ప్రజల మనిషిగా గుర్తింపు పొంది నట్లు వారి పేర్కొన్నారు. బీఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మున్సిప ల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ టేకులపల్లి రామిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ ఎలక్షన్ రెడ్డి, బీజేపీ నాయకులు వెంకట రమణ, అరవింద, మనోహర్, మహేం దర్, రాములు, పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నివాళులు అర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఆయనకు భార్య సుమతి, ఇద్దరు కుమారులున్నారు.

మంచి నేతను కోల్పోయాం

గజ్వేల్ మండలంలో మంచి రాజకీయ నాయకుని కోల్పోయాం. పేదల కోసం పనిచేసే నాయకులుగా గుర్తింపు ఉంది. పార్టీలకతీతంగా అభివృద్ధి చేశారు. ఆయన మృతి గజ్వేల్ మండలానికి తీరని లోటని పేర్కొన్నారు. రాజు మృతదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు.


-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

మంచి ప్రజాప్రతినిధి మల్లం రాజు

గజ్వేల్ తాలుకలో మంచి ప్రజాప్రతినిధిగా పేరు తెచ్చుకున్నారని మెదక్, మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ఈటల రాజేందర్ అన్నారు. కొలుగూరు గ్రామంలో రాజు మృతదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు.


-ఎంపీలు

షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట : ఎటువంటి షరతులు లేకుండా రూ.2 లక్షల వరకు రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించ దానికి కృషి చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఏవోకు వివిధ సమస్యల పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే రైతు భరోసా రైతులకు అందించాలని, అలాగే సన్నా వడ్లతో పాటు దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసాను విడుదల చేస్తామని చెబుతున్న ప్రభుత్వం ఇప్పటివరకు కూడా ఇవ్వకపోవడం ఆవేదనను కలిగిస్తుందన్నారు. రైతు రుణమాఫీ పై ప్రభుత్వం అధికారులతో రైతుల అప్పులను ఎంక్వయిరీ చేయించి వెంటనే రుణమాఫీ చేయాలని కోరారు. రైతుల పక్షాన ఉంటామన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో తమ పనులను చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, నాయకులు బాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, కత్తుల నరసింహారెడ్డి, అత్తిని కుమారు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులుగా పిల్లి నర్సింలు



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

ముదిరాజ్ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా పిల్లి నర్సింలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రావు తెలిపారు. సోమవారం సిద్దిపేటలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో నూతన కమిటీని నియామకం చేసి అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లి నర్సింలు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా నిమించినందుకు రాష్ట్ర అధ్యక్షులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ముదిరాజ్‌ల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ముదిరాజ్ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి ముందుకు తీసుకవెళ్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సభ్యులు కుల బాంధవులు, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌జేయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా బాపురెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా బాపురెడ్డి ఎన్నికైనట్లు నేషనల్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఇండియా) జాతీయ ఉపాధ్యక్షులు ఎస్. పురుషోత్తం, టీఎస్‌జేయూ రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్ తెలిపారు. సోమవారం పట్టణంలోని శివానుభవ ఫంక్షన్ హాల్‌లో టీఎస్ జేయు సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపాని నాగరాజు ముఖ్యఅతిథులు హాజరయ్యారు. సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులందరికి ఇల్లు లేదా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే జర్నలిస్టుల నుంచి ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. చిన్న పత్రికలను ఎంప్యానల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు చింతలపల్లి బాపురెడ్డి మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్న సభ్యులకు, జాతీయ, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో టీఎస్‌జేయూ జిల్లా నాయకులు కొత్తపల్లి రాజేందర్, గుడి భాను ప్రకాష్, బడుగు భాస్కర్, గుడిసె ప్రభు, బచ్చని శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీలలో సర్దుబాటు చేయాలని మంత్రికి విన్నపం



నవతెలంగాణ-సిద్దిపేట

గత15 ఏళ్లుగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో డాటా ఎంట్రీ ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్‌గా ఔట్‌సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న తమను ఖాళీలలో సర్దుబాటు చేయాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందించినట్లు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తెలిపారు. సోమవారం హైదరాబాదులో ఆయనను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగాల, ప్రమోషన్‌ల, ట్రాన్స్ఫర్స్, కారుణ్య నియామకాల ద్వారా తమ స్థానంలో రెగ్యులర్ ఉద్యోగులు వచ్చినప్పుడు, తమను తొలగించవద్దని, గత 15 ఏండ్లుగా సేవలందిస్తున్నామని, ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, సూపరింటెండెంట్ కేటగిరిల్లో సర్దుబాటు చేయాలని కోరారు. తమ సమస్యను విన్న మంత్రి సానుకూలంగా స్పందించారని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తెలిపారు.

జిల్లా అడిషనల్ కలెక్టర్ బదిలీ



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా పనిచేస్తున్న శ్రీనివాసరెడ్డిని ప్రభుత్వం ఖమ్మం అడిషనల్ కలెక్టర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. చీఫ్ ఎలక్ట్రోల్ కార్యాలయంలో ఎస్‌జీడీసీగా పని చేస్తున్న అబ్దుల్ అహమద్‌ను బదిలీపై సిద్దిపేట అడిషనల్ కలెక్టర్‌గా వచ్చారు.

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఏసీపీ



నవతెలంగాణ-నంగునూరు

మండలం రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్‌ను సిద్దిపేట ఏసీపీ జి.మధు సోమవారం సందర్శించారు. వార్షిక తనిఖీ లో భాగంగా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులను, పెండింగ్ ఫైల్స్‌ను తనిఖీ చేశారు. అంతకు ముందు పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఏసీపీని ఎస్సై ఎం.డి.ఆసీఫ్ స్వాగతం పలికారు.

ప్రార్థన మందిరాన్ని కూల్చిన గుర్తుతెలియని వ్యక్తులు

- సార్ల వాడను సందర్శించిన పోలీసు అధికారులు
- ప్రజలంతా సామరస్యంగా ఉండాలి
- అడిషనల్ డీసీపీ



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సార్ల వాడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిస్టియన్ ప్రార్థన మందిరాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి కూల్చేశారు. గ్రామాన్ని పోలీసు ఉన్నతాధికారులు సోమవారం సందర్శించారు. గ్రామంలో ఆదివారం రాత్రి ప్రార్థన మందిరం కోసం నిర్మిస్తున్న నిర్మాణాన్ని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారని తెలియడంతో పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు. అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం, తొగుట సీఐ లతీఫ్ లతో పాటు పలువురు పోలీసులు గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. ప్రజలంతా సామరస్యంగా ఉండాలని డీసీపీ తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా ఎవరు కూడా ఇలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని సూచించినట్లు తెలిసింది. నిర్మాణాన్ని కూల్చివేసిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-సిద్దిపేట

బూరుగుపల్లి 11 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రూరల్ ఏడీఈ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బూరుగుపల్లి పారిశ్రామిక ప్రాంతం, గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

సౌత్ ఇండియా కబడ్డీ పోటీలకు హుస్నాబాద్ విద్యార్థులు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

సౌత్ ఇండియా యూనివర్సిటీ కబడ్డీ పోటీలకు హుస్నాబాద్ కబడ్డీ క్లబ్ నుంచి ముగ్గురు విద్యార్థుల ఎంపికైనట్లు కబడ్డీ కోచ్ మడక కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న కరీంనగర్ శాతావాహన యూనివర్సిటీలో జరిగిన కబడ్డీ పోటీల్లో గడిపె సిద్ధు, ఎండీ ఆల్ఫాజ్, కోయిలకరి శ్రీశైలం ప్రతిభ కనబరచి ఎంపిక కావడం హర్షనీయమని అన్నారు. చెన్నైలో ఈ నెల 30 నుంచి సౌత్ ఇండియా కబడ్డీ పోటీలకు శాతవాహన యూనివర్సిటీ టీంకి గడిపే సిద్ధు కెప్టెన్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నాడన్నారు. వీరి ఎంపిక పట్ల బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , గ్రంథాలయ శాఖ చైర్మెన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న అభినందనలు తెలిపారు.

మట్టిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కడవేరుగు గ్రామ చెరువులోని నల్ల మట్టిని ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా సోమవారం అదే గ్రామానికి చెందిన ఆరుట్ల బాబు, కొండపాక మండల కేంద్రానికి చెందిన రేపాక వెంకటేష్, తూర్పాటి రాజు రెండు టిప్పర్లలో హిటాచి ద్వారా నింపుకొని రవాణా చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకున్నట్లు సిద్దిపేట టాస్క్ ఫోర్స్, చేర్యాల పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, చేర్యాల ఎస్ఐమాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేర కు జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పీడీఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన, నిల్వ ఉంచిన, మట్టి తవ్వి అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తు పత్రాల అందజేత



నవతెలంగాణ-నంగునూరు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమో దు పూర్తి చేసిన దరఖాస్తు పత్రాలను సోమవారం మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డికి పీఆర్టీయూ నాయకులు అందజేశారు. పీఆర్టీయూ నంగునూరు మండల అధ్యక్షులు ఎర్ర పార్థసారథి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొత్తపల్లి రవిలు మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలలు, ఆదర్శ పాఠశాల, పాలిటెక్నిక్, జూనియర్ కళాశాల, కేజీబీవీల్లో పనిచేస్తున్న మొత్తం 130 మంది బోధన సిబ్బంది ఓటు నమోదు పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కన్యాలాల్, సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, నగేష్, రాజిరెడ్డి, రాంగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులుగా చిట్యాల విజయేందర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా చిట్యాల విజయేందర్ రెడ్డిని ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కౌన్సిల్ సమావేశంలో 2024-26 ఏడాదికి నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల అధికారులుగా రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు, పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కనకయ్యలు వ్యవరించారు. సిద్దిపేట జిల్లా నూతన కమిటీలో ఉపాధ్యక్షులుగా నర్సింహా రెడ్డి, మల్లేశం, పాపి రెడ్డి, సుశీల, అజీజ్, ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా సుంచు నరేందర్, కార్యదర్శులుగా సత్యనారాయణ, శివాజీ, రాంరెడ్డి, సత్య కృష్ణ, మంజుల, శ్రీనివాస్, రాములు, రాష్ట్ర కౌన్సిలర్లుగా తిరుపతి రెడ్డి, రాజులు, రామస్వామి, గంగా భవాని, రాజయ్య, జమీర్ మోహియొద్దీన్, జానకి రాములు, వజ్రమ్మ, తిరుపతిలు ఎన్నికయ్యారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

- మండల విద్యాశాఖధికారి సత్యనారాయణ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

ప్రభుత్వ ఉద్యోగులకైనా ఉపాధ్యాయులకైన బదిలీలు సహజ మని రాయపోల్ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రడ్డి అన్నారు. సోమవారం మండ లం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యా యులు బాల్ రెడ్డి, రమాదేవిలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యాశాఖ అధికారికి పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు విద్యార్థులు శాలువాతో జ్ఞాపకాలు పూలదండలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉపాధ్యాయుల బంధం శాశ్వతంగా కొనసాగుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, వంశీ కృష్ణ, మల్లికార్జున, స్రవంతి, మంజుల, శృతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ రాధా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 19 దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అందులో కొన్ని దరఖాస్తులు..

కొండపోచమ్మ సాగర్ భూమి నిర్వాసితుల



గ్రామం బైలంపూర్, మండలం ములుగు, జిల్లా సిద్దిపేట నివాస్తులు భీమర జయమ్మ , దాసరి కమలమ్మ , తిమ్మ బాలమని, బబ్బురి భారతమ్మ , పల్లె రాజమ్మ, తదితరులు కలిపి పదిమంది, అదేవిధంగా గ్రామం మామిడ్యాల, మండలం ములుగు గ్రామ నివాస్తులు, దాసరి కమలమ్మ , మైలారం మైసమ్మ, బొల్లారం నరసింహులు, ఎర్రోళ్ల రేణుక, తదితరులు కలిపి పదిమంది, రెండు గ్రామస్తులు కలిపి 20 మంది కలిసి కొండపోచమ్మ సాగర్ భూమి నిర్వాసితుల ప్యాకేజీ డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం, చదువుకున్న విద్యార్థులకు ప్యాకేజీ ఇతర ప్యాకేజీలు ఆ కుటుంబాలకు జీవనో ఉపాధి కల్పిస్తామని అప్పటి ప్రభుత్వం చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ప్యాకేజీలు గాని ఉపాధి కానీ లేదు వెంటనే ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలని రెండు గ్రామస్తులు ప్రజావాణిలో కోరారు.

మల్లన్న సాగర్ ముంపు గ్రామం వేములగట్ గ్రామస్తులు

మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన వేములగట్, ముట్రాజ్ పల్లి మండల గజ్వేల్ వాస్తువులు ఆర్అండ్ఆర్ కాలనీలో రెండేండ్లుగా నివాసము ఉన్నారు. డ్రైనేజీ లైన్ రోడ్డు త్రాగనీకి నీరు సరిగా లేదు, కాలనీలో మురుగు కాలువలతో వాసులకు మలేరియా, డెంగు జ్వరాలు వస్తున్నాయి. రోడ్లు సరిగా లేనందున రాకపోకలు ఇబ్బందిగా ఉంది కాబట్టి గాంధీ విగ్రహం నుంచి రెండవ గల్లి వరకు డ్రైనేజీ, సిసి రోడ్డు నీటి సరఫరా లైను మంజూరు చేయాలని ప్రజావాణిలో కోరారు.

దౌల్తాబాద్ మండలం నివాస్తురాలు



దుద్దెడ జయమ్మ గ్రామం దౌల్తాబాద్ మండలం నివాస్తురాలు సొంత పట్టా భూమి సర్వే నంబర్ 491-1 ఎకరం 24 గుంటలు (1-24), 25 ఏండ్ల నుంచి కబ్జాకు ఉంటూ వ్యవసాయం చేస్తూ జీనోపాధి పొందుతున్నాను. మా భూమి తక్కువ ఉన్నందున పెద్దమనుషుల సమక్షంలో సర్వే చెయ్యగా పక్కన ఉన్న లక్ష్మయ్య భూమిలో ఉన్నదని తేలింది. దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నా పట్టా భూమి అయినందున ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని ప్రజావాణిలో దరఖాస్తు పెట్టి కోరారు.

తహసీల్దార్‌గా సంజీవ్ కుమార్



నవతెలంగాణ -దుబ్బాక

దుబ్బాక మండల నూతన తహసీల్దార్‌గా ఈ.సంజీవ్ కుమార్ సోమవారం బాధ్యతల్ని స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా మద్దూరు మండలం నుంచి దుబ్బాక కు బదిలీపై విచ్చేసారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి సిద్దిపేట రూరల్ మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్‌కు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. తహసీల్దార్ వెంకట రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సందీప్, ఆర్ఐలు నరసింహారెడ్డి, నరేందర్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థి దశ చాలా కీలకమైనది

- గజ్వేల్ సీఐ బి.సైదా



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని, సోషల్ మీడియా సినిమాలకు అట్రాక్టివ్ అయి జీవితాలు నాశనం చేసుకోవద్దని గజ్వేల్ సీఐ బి.సైదా అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో జ్ఞాన ఒకేషనల్ జూనియర్ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులకు అంటి డ్రగ్స్, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సీఐ మాట్లాడుతూ అంటి డ్రగ్స్, మహిళల రక్షణకు ఉన్న చట్టాల సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించమన్నారు. ప్రతి విద్యార్థిని గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్, గంజాయి, మత్తు పదార్థాలు డ్రగ్ దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్, మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ రోజు కార్యక్రమం నిర్వహించామన్నారు. షీటీం యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల పై అవగాహన కల్పించామన్నారు. ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాల పరిణామాల పై విద్యార్థులకు వివరించామన్నారు. సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల పై విద్యార్థులతో చర్చించామన్నారు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల, పిల్లల రక్షణకు చట్టా ల గురించి తెలియజేశామన్నారు. మహిళలు గృహహింస, వరకట్నం, శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి తెలిపారు. స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించమన్నారు. డయల్ 100సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ రమేష్, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ సిబ్బంది శ్రీరాములు, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి, పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

- ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలవుదాం
- సీపీ.డాక్టర్ బి.అనురాధ



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

రక్తదానంతో ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలు అవుదామని సిద్దిపేట సీపీ. డాక్టర్ బి. అనురాధ పిలుపునిచ్చారు. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో భాగంగా సీపీ ఆఫీస్‌లో గ్రీవెన్స్ హాల్లో మెగా రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ శిబిరంలో పోలీస్ అధికారులు సిబ్బంది, ప్రజలు, యువకులు పాల్గొని రక్తదానం చేయగా, 62 యూనిట్ల రక్తంను సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసు వీరులను ఈ సమాజం ఎప్పుడూ గుర్తుకు ఉంచుకుంటుందని, వారి అడుగుజాడల్లో నడచి, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఏ జిల్లాలో లేని విధంగా సిద్దిపేట జిల్లాలో ఒక గ్రూప్ ఏర్పాటు చేసుకుని ఆపదలో ఉన్నవారికి పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతినిత్యం ఎవరో ఒకరు రక్తం దానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, సీఐలు వాసుదేవరావు, ఉపేందర్, ప్రవీణ్ కుమార్, శ్రీను, ఇంచార్జ్ డీఎంహెచ్వో ఆనంద్, సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి



నవతెలంగాణ-నంగునూరు

పెండింగ్‌లో ఉన్న అన్ని డీఎలను ఏరియర్స్‌తో సహా చెల్లించి వెంటనే పీఆర్సీని ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నంగునూరు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నంగునూరు మండల తహసీల్దార్ సరిత కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ శాఖ అధ్యక్షులు పయ్యావుల జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు చెల్లిస్తారని ఆశా పడ్డామని తెలిపారు. విద్యారంగంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఉపాధ్యాయులు పది నెలలకు పైగా ఎదురు చూపులే మిగిలాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా ఉపాధ్యాయులకు న్యాయపరంగా రావాల్సిన 5 డీఎలను, జీపీఎఫ్ ,మెడికల్, సరెండర్ బిల్లులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు, జీతాలకు సంబంధించిన సప్లమెంటరీ బిల్లులు అన్ని పెండింగ్‌లో పెట్టడం వలన ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తపస్ నంగునూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసేలా రూపొందించిన జీవో నెంబర్ 25 వెంటనే రద్దుచేసి ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను నిలిపివేయాలని పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడీల శ్రీకాంత్, రాగుల వీరారెడ్డి, విజయ్ కుమార్, పాల్గొన్నారు.

317 జీవోలోని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-రాయపోల్

గత ప్రభుత్వం పాలనలో తీసుకొచ్చిన చీకటి జీవో 317 జీవోలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని 317 జీవో బాధిత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి శివరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం చేస్తూ 317 జీవోను తీసుకువచ్చిందని దానివల్ల అనేక మంది ఉపాధ్యాయులు దూర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగం చేయాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో భాగంగా అధికారంలో రాగానే 48 గంటల్లో 317 జీవో సమస్యను పరిష్కరిస్తామని తెలపడం జరిగింది. నూతన జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత ఉద్యోగస్తులను 300 నుంచి 400 కిలోమీటర్ల సుదూర దూర ప్రాంతాలకు బదిలీ చేశారు. ఇట్టి శాశ్వత బదిలీల కారణంగా ఉద్యోగస్తులు తమ సొంత జిల్లాలను వదిలి ఉద్యోగం చేయాల్సి వస్తుంది. ఈ సమస్యను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ జీవో శాశ్వత పరిష్కారం కొరకు గత పది నెలల క్రితం మంత్రుల సమక్షంలో సబ్ కమిటీని ఏర్పాటు చేసి ఉద్యోగ జేఏసీల ద్వారా ఉద్యోగస్తులు ద్వారా వినుతలను స్వీకరించి నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. ఇట్టి సబ్ కమిటీ నివేదికను ఉద్యోగస్తులకు దీని ప్రతిని అందించి అందరికీ న్యాయం అయ్యే విధంగా 317 జీవోను శాశ్వత పరిష్కారం చేస్తానని చెప్పారు. సబ్ కమిటీ సమర్పించిన నివేదికను బహిర్గతం చేయకుండా న్యాయపరమైన చిక్కులు ఉన్నాయని కారణంతో కాలయాపన చేస్తుందన్నారు. కావున వెంటనే సబ్ కమిటీ నివేదికను బహిర్గతం చేసి 317 జీవో బాధితులు అందరికీ శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో ఉద్యోగ విరమణ, బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు సింగిల్ విండో వైస్ చైర్మెన్ ఎగ్గిడి ఐలయ్య ఆధ్వర్యంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకలు మాట్లాడుతూ జనగామ గ్రామంలో ఉద్యోగాలు చేసి, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్నారని అన్నారు. ఎలాంటి రిమార్క్ లేకుండా మా ఊరికి సేవాలాంధించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం ఉద్యోగులు లావుడ్య కిషన్ నాయక్, ఏఈవో శ్రీలత, ఎండి హైమోద్దిన్ లు మాట్లాడుతూ జనగామ గ్రామంతో మాకు ఎంతో అనుబంధం ఉందని, ఇక్కడినుంచి వెళ్లిపోవడం బాధిస్తోందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అంటేనే బదిలీలు తప్పనిసరి అని తెలిపారు. ఎక్కడ పనిచేసిన గ్రామంతో ఉన్న అనుబంధాన్ని మర్చిపోలేమని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బోలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగపెల్లి ఐలయ్య, సింగిల్ విండో వైస్ చైర్మెన్ ఎగ్గిడి ఐలయ్య, మాజీ సర్పంచ్‌లు ముత్యాల సంజీవరెడ్డి, రాజిరెడ్డి, జనగామ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు పరశురామ్, అల్లాడి రవి, గంపల శ్రీను వల్లపు కొమురెల్లి, బైతి బీరయ్య, పుదరి రాజయ్య, కొడముంజ పోచయ్య, పిరల ఎల్లయ్య, జకబ్, వొద్దిరాల సంపత్, ఇరగాదిండ్ల కుమార్, నవీన్, దేవరాజ్, రాములు, తదితరులు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు సమాజానికి ఆదర్శం

- మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు



నవతెలంగాణ-రాయపోల్

అంకిత భావంతో పనిచేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచే వారే ఉపాధ్యాయులని దౌల్తాబాద్ విద్యాశాఖ అధికారి గజ్జల కనకరాజు అన్నారు. సోమవారం గాజులపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విద్యాశాఖ అధికారి ముఖ్యఅతిథిగా హాజంయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు ఎస్.రాజసి ంహ, సిహెచ్. అనిల్ కుమార్ రెడ్డి ఇద్దరు ఉపాధ్యాయులు సుమారు 13 ఏండ్లుగా ఈ పాఠశాలలో సేవలందించి ఇటీవల ప్రభుత్వం చేపట్టినటువంటి బదిలీల్లో ఇతర మండలాలకు వెళ్లడం జరిగిందన్నారు. ఇద్దరు ఉపా ధ్యాయులు కూడా అంకితభావంతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారని కొనియా డారు. గ్రామంలో అందించిన సేవలకు గాను తల్లిదండ్రులు ఉపాధ్యా యులు గ్రామ పెద్దలు అందరూ ఉపాధ్యా యులు ఘనమైన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మీరు నేర్పినటు వంటి క్రమశిక్షణతోటే విద్యార్థులు సక్రమమైన జీవితాన్ని అనుభవి స్తున్నారని తల్లిదండ్రులు తమ ఉపన్యాసాల ద్వారా ప్రసం గించడం జరిగింది.విద్యార్థులు తమ యొక్క అనుభవాలను వివరిస్తూ కన్నీటి పర్యంత మయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు లు త్యాగరాజు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు నవీన్ కుమార్ రెడ్డి, నర్సింలు, సిఆర్పి రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కొరతు డీఎస్ఎస్ వ్యవస్థాపకులు శంకర్, జిల్లా అధ్యక్షులు చిట్టెల సంపత్‌లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జిల్లా కేంద్రంలో తప్పకుండా జరిపించి, ఆ రోజు అర్హులైన వికలాంగులకు స్కూటీలు అందజేయాలన్నారు. సదరం సర్టిఫికెట్ పొందిన అర్హులైన దివ్యాంగ్యులందరికి ప్రభుత్వం పెంచిన పెన్షన్ రూ.6016 ఇవ్వాలని తెలిపారు. రాష్ట్రంలో కుల గనణతో పాటు వికలాంగుల యొక్క గణన కూడా చేయాలని కోరారు. అర్హులైన దివ్యాంగ్యులందరికి ఇందిరమ్మ ఇండ్లు , అంత్యోదయ కార్డులు ఇవ్వాలన్నారు. అదేవిధంగా దివ్యాంగులకు సంబంధించిన వ్యవసాయ భూమి 2018లో ధరణిలో వేరే వారి పేరిట తెలియకుండా మారింది ఇలాంటి సంఘటనలు జరగకుం డా చూడాలని దివ్యాంగులకు న్యాయం జరిగేలా రెవెన్యూ వారు ప్రత్యేక చొరవ తీసుకొని ఎవరి భూమి వారికి రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు పెట్టి కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, వేల్పుల ప్రవీణ్ ఉన్నారు.

సమీకృత మార్కెట్ చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

- ఏకగ్రీవంగా తీర్మానం చేసిన పాలకవర్గం

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో వేజ్ నాన్ వెజ్ సమీకృత మార్కెట్ చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి చిరు వ్యాపారులకు ఉపాధి కల్పిస్తామని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ అన్నారు. సోమవారం నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం తొలి సమావేశాన్ని నిర్వహించి అందులో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చిరు వ్యాపారులను తొలగించి మార్కెట్ నిర్మించిందని దాంతో అనేకమంది చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోయినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమీకృత మార్కెట్ చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. రైతులకు నాణ్యమైన సేవలు అందించడానికి పనిచేస్తుందని అన్నారు. రైతులను దళారులు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని, రైతుల తమ పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోని అమ్మి గిట్టుబాటు ధరలు పొందాలని వారు అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మెన్‌ని, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్‌ను, డైరెక్టర్లను మున్సిపల్ చైర్మెన్ ఎన్‌సీ రాజమౌళి శాలువలతో ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్ వెస్లీ, ఏడిఏ బాబు నాయక్, ఏవో నాగరాజు, సూపర్వైజర్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్టు వాల్ పోస్టర్ విడుదల



నవతెలంగాణ-గజ్వేల్

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ వాల్ పోస్టర్ గజ్వేల్ మండల విద్యాధికారి వై. కృష్ణ చేతుల మీదుగా గజ్వేల్ మండల విద్యాధికారి కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ, తరగతిలో విద్యార్థులకు నవంబర్ 7 పాఠశాల స్థాయిలో నిర్వహిస్తారని జనవిజ్ఞాన వేదిక నిర్వాహకులు తెలిపారు. అలాగే మండల స్థాయి నవంబర్ 21, జిల్లా స్థాయి నవంబర్ 28న నిర్వహిస్తారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం కోసం చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రతి ఏడాది నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో నిర్వహించే టాలెంట్‌కు ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులు సహకరిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు పి. నర్సింలు, జిల్లా అధ్యక్షులు సత్యం పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన ఎంఈవో



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని వెంకటేశ్వరపల్లి, చెంచల్‌చెర్వుపల్లి, షేర్‌ఆలీనగర్, నకిరెకొమ్ముల, శ్రీరాములపల్లి, బీసీ కాలనీ కోహెడ, తీగలకుంటపల్లి, పరివేద గ్రామాల్లోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సోమవారం ఎంఈవో ఆర్.పద్మయ్య సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో అమలు చేస్తున్న తొలిమెట్టు అభ్యసన కార్యక్రమ పురోగతి, ఎఫ్ఆర్ఎస్ హాజరు, యూడైస్‌లో విద్యార్థుల వివరాలు, మధ్యాహ్న భోజన పథక అమలు పరిశీలించారు. పదోతరగతి విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షలకు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. మొబైల్ వాడకాన్ని తగ్గించి, ఉపాధ్యాయులు చెప్పిన ప్రకారం ప్రణాళికను ఏర్పరచుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.